
## కూకట్ పల్లి ఉప కమీషనర్ గంగాధర్ ను కలిసిన శివరాజ్ గౌడ్.



**కూకట్ పల్లి ,జనవరి 18(వార్తాప్రభ)**శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు శివరాజ్ గౌడ్ కూకట్ పల్లి ఉప కమిషనర్ ను శనివారం మూసాపేట్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బిరదర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

### పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



**కూకట్ పల్లి,జనవరి 18 (వార్తాప్రభ):** స్వర్గీయం నందమూరి తార కరామా రావు వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె.పి. హెచ్.పి. డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కె.పి.హెచ్.బి. కాలనీ లోని వసంత్ నగర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగపురుషుడు నందమూరి తారక రామారావు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహానుభావుడని తన నటన తోఎంతోమంది హృదయాల్లో నిలిచిపోవడమే కాకుండా ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మహానుభావుడని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ లోని తొమ్మిదవ ఫెస్ లోని హౌసింగ్ బోర్డు వేలానికి పెట్టిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు,ఎర్ర నాగేశ్వరరావు,శ్యామల రాజు, సాయి బాబా చౌదరి,నాయకులు, కార్యకర్తలు, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ నివాళి



**హైదరాబాద్ : జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నటుడిగా, నాయకుడిగా, సీఎంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. నేడు ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించనున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. బసవతారకం ఆసుపత్రిలో నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్‌కు నివాళి అర్పించనున్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి-సుజనాచౌదరి

### పశ్చిమలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో సుజన



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లలో వర్ధంతి వేడుకల్లో సుజనా చౌదరి పాల్గొన్నారు..40 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పి వి సుబ్బయ్య ఆధ్వర్యంలో కనకదుర్గ ఫ్లైఓవర్ వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణ తో ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని అనడానికి ఎన్టీఆర్ ఉదాహరణ అన్నారు. రాజకీయాలు పదవుల కోసం కాదని ప్రజాసేవ కోసమని ఆయన నిరూపించారని తెలిపారు. ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ పది కాలాలపాటు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.43వ డివిజన్ టిడిపి అధ్యక్షులు మోరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో ఊర్మిళా నగర్ లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అన్నదానం చేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ అలుగుండ్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు భవాని పురం బ్యాంక్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో భవానిపురం లోని శివాలయం సెంటర్లో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా పాల్గొన్నారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు బొమ్మసాని సుబ్బారావు, గన్నే ప్రసాద్ (అన్నా) ఎన్ వెంకట్రావు, మహేష్, మల్లికార్జున, కాళిదాస్, పెద్ది సతీష్, మేరీ, రౌతు రమ్య ప్రియ, బ్రహ్మారెడ్డి, నారాయణ, రామానాయుడు, సురేష్, గుండారపు హరిబాబు, రేగళ్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీతో దొంగతనాలకు అడ్డుకట్ట వేద్దాం!!

● యాంటీ థెఫ్ట్ అలారం లాక్ ప్రతి ఇంటికి అమర్చుదాం ● అలారం శబ్దంతో చుట్టుపక్కల వారు అలర్ట్ ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 18 (వార్తాప్రభ ప్రతినిధి)**టెక్నాలజీతో దొంగతనాలకు అడ్డుకట్ట వేద్దాం అని ప్రజలకు సూచనలు చేశారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శనివారం సీపీ కార్యాలయంలో యాంటీ థెఫ్ట్ అలారం లాక్ డివైజ్ పనితీరును క్లుప్తంగా మీడియాకు వివరించారు. ఒకసారి లాక్ అమర్చి యాక్టివ్ చేసిన తర్వాత ముట్టుకున్న, పగలగొట్టాలని చూసిన, ఏ రకంగా అయినా డ్యామేజ్ చేయాలని చూసినా 10 సెకండ్ల పాటు కంటిన్యూగా అలారం మోగుతుంది అని, మరల ప్రయత్నించిన అదేవిధంగా జరుగుతుంది అని వివరించారు. ఈ కామర్స్ ఆన్ లైన్ ద్వారా లభించే ఈ డివైజ్ ను ప్రజలందరూ తమ ఇళ్లకు, బీరువాలకు అమర్చుకోవాలి అని తద్వారా దొంగతనాలను అరికట్టాలి అని సూచించారు. 300 నుంచి 500 రూపాయల లోపు ఈ యొక్క పరికరం లభిస్తుంది అని అన్నారు. 105 నుంచి 115 డెసిబుల్స్ ధ్వనితో మ్రోగే అలారం శబ్దంతో చుట్టుపక్కల వారు అలర్ట్ కావచ్చు అని తెలిపారు. మారుతున్న సమాజంలో టెక్నాలజీతో వివిధ రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చు అని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, సిసిఆర్ బి ఇన్ స్పెక్టర్ , ఆర్ఐ పాల్గొన్నారు

## అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్ కు ఘన సన్మానం

● యాదవుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసే వ్యక్తి చింతల రవీందర్ యాదవ్
● రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథ్ యాదవ్



**హైదరాబాద్, జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈనెల13వ తారీకున జైపూర్ లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశంలో తెలంగాణ నుండి యాదవ యువ నాయకుడైన చింతల రవీందర్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని వారి నివాసంలో అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడికూడ రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ తాలూకా నుండి షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడితో పాటు తాలూకా మరియు ఆరు మండలాల అధ్యక్షులు హాజరై శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని నడికూడ రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యాదవుల అభ్యున్నతికి వారి శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తూ అందర్నీ ఏకతాటిపై తెచ్చే విధంగా కృషి చేస్తున్నటువంటి విద్యావంతుడు చింతల రవీందర్ యాదవ్ లాంటి వారికి ఇలాంటి రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషకరామని అన్నారు. మునుముందు యాదవుల కొరకై విద్యా పరంగా,ఆర్థిక పరంగా మరియు రాజకీయంగా ఎదుగేటందుకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో యాదవులకు పెద్దపీట వేసే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా యువత అధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు పద్మారం వెంకటేష్ యాదవ్, సుధాకర్ యాదవ్,జిల్లా యువత ఉపాధ్యక్షుడు జావాజీ శ్రీనివాస్ యాదవ్,కార్యదర్శి మామిడిపల్లి సాయి కుమార్ యాదవ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోని మల్లేష్ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు దన్నాడ జంగయ్య యాదవ్,కొందుర్గు మండల అధ్యక్షుడు బుయ్యని రవీందర్ యాదవ్,చౌదరిగూడ మండల అధ్యక్షుడు అంకం శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## రక్త దానం చేసి ప్రమాదంలో ఉన్న వారిని కాపాడండి.

### ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ






**శేరిలింగంపల్లి,జనవరి 18 (వార్తాప్రభ):**తెలుగుజాతి ఇలవేలుపు ,మరణం లేని జననం విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ, నటరత్న,పద్మ శ్రీ,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ త్రివేణి సర్కిల్ వద్ద కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆ మహానుబావుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి,రక్తదానం శిబిరాన్ని ప్రారంభించి,స్వయంగా రక్తదానం చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్బంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు,విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ,నటరత్న,పద్మ శ్రీ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు అని తెలియజేసారు. అన్న అనే పదానికి మారు పేరు,సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అని భావించి ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన మహానుభావుడు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్పూర్తి ప్రదాత అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అనిమరణం లేని జననం. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. యుగ పురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మహా రక్త దానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది శుభపరిణామం అని, అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,స్వయంగా రక్థదానం చేసి,కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. స్వచ్చంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని,అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పది అని,ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని,నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారు అని కావున ప్రతి ఒక్కరు స్వచ్చంద గా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు,శ్రేయభిలాషులు, మిత్రులు,నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 18 (వార్తాప్రభ) :** సామాజిక, సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన లో రంగరాజు రంగారావు రచించన సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం సూరారం కాలనీ, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయములో శనివారం జరిగింది. నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, అవధాని, హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ పాల్గొని ఆడియో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ మాట్లాడుతూ... సనాతనం అంటే ఎల్లప్పుడు ఉండేదని, ఆది అంతం లేనిదని, అదే మన సనాతన ధర్మం గొప్పతనమని తెలిపారు, ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటుతూ రంగరాజు రంగారావు ఒక అద్భుతమైన పాటను రాయడం, దానికి రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సనాతన ధర్మం విశిష్టతను తెలియజేస్తూ మద్యమద్యలో హాస్యాన్ని జోడించి సభికులను ఉత్తేజపరిచారు.



సభాధ్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి, దాని గొప్పతనం గురించి రచయిత చక్కగా వివరించారని తెలిపారు. మన ధర్మం పై ఎన్నో దాడులు జరిగాయని, అయినా మన ధర్మం చెక్కుచెదరడం లేదని ఈ విషయాలను రచయిత వీణుల విందుగా పాటలో పొందుపరచడం విశేషమని పేర్కొన్నారు. పాట రచయిత రంగరాజు రంగారావు మాట్లాడుతూ... అన్య మతస్థులు సనాతన ధర్మాన్ని తూలనాడటం తట్టుకోలేక సనాతన ధర్మం విశిష్టతను తెలియపరిచేందుకే ఈ పాటను రచించినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటి అధ్యక్షుడు రవీందర్ యాదవ్, స్వరకల్పన రాయారావు విశ్వేశ్వర్ రావు, మంత్రి శేషారావు తదితరులు మాట్లాడుతూ... సనాతన ధర్మం గొప్పతనాన్ని, పాట రచనా శైలిని చాటి చెప్పారు. ఈ పాటలో సనాతనం గొప్పతనం గురించి సుందరంగా పాటను తీర్చిదిద్దడం గొప్ప విషయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సామంతపూడి మోహన రాజు, రామచంద్రారెడ్డి, వెంకటేష్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, సింహాచలం శ్రీధరాచార్యులు, పాపయ్య, సురేష్ శర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఎమ్మెల్యే కృష్ణారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు



**శేరిలింగంపల్లి,జనవరి 18 (వార్తాప్రభ):**సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని కూకట్‌పల్లి లోని వారి నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలసి సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన మియాపూర్ డివిజన్ పరిధిలోని బి.కె ఎంక్లేవ్ కాలనీ చెందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు వారితోపాటు బీఆర్ఎస్ నాయకులు మెడిప్లస్ శ్రీనివాస్,సయ్యద్ ముజాహిద్ తదితరులు ఉన్నారు.

## శిల్పారామం లో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,జనవరి 18 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నిర్మల ప్రభాకర్ ,డైరెక్టర్ కనక దుర్గ నృత్య విభావరి,పాలక మండలి పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది,శ్లోకం,వినాయక స్తోత్రం,లింగాష్టకం,అన్నమాచార్య కీర్తన,అలరులుకు రియగా,శబ్దం, ఘంటము పూయరుగా,జతిస్వరం, అయిగిరినందిని అంశాలను సంహిత,సహస్ర,పూర్వి,రితిక, దిత్య,ఆధ్య,కనిష్క,నికిత,నక్షత్ర, ఆరోహి,కృతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.ప్రముఖ నాట్య గురువులు ఓలేటి రంగమని,నిర్మల విశ్వేశ్వర రావు,జి వెంకట్ రెడ్డి,జి వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్,డాక్టర్ కుసుమ భోగరాజు,కుసుమ కమలరత్నం మెమోరియల్ ట్రస్ట్ వారు అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## జగద్గిరిగుట్ట లో హైడ్రా కమిషనర్ పర్యటన...

### దేవాలయాల భూములు కబ్జాలపై చట్టపరమైన చర్యలు తప్పవు : హైడ్రా ఎ.వి.కమిషనర్ రంగనాథ్





**జగద్గిరిగుట్ట జనవరి 18 (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట కొండపై గల గోవిందరాజు దేవాలయం కోనేరు ను కబ్జా చేస్తున్నారని ఇటీవల ఆలయ పూజారి గుడిలో కన్నీరు పెట్టుకున్న వీడియో వైరల్ అయ్యింది. ఈ వీడియో కాస్త హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ దృష్టికి రావడంతో కోనేరు కబ్జా పై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి జగద్గిరిగుట్టలోని కొండపై ఉన్న దేవాలయాల భూములను, గోవిందరాజు స్వామి ఆలయం ముందర ఉన్న కోనేరును అలాగే పరికి చెరువును కూడా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దేవాలయాల భూములు కబ్జాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు



**జవహర్ నగర్, జనవరి, 18:(వార్తా ప్రభ)** నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకులుస్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటరమణ, లింగాల సూరిబాబు, స్వామి యాదవ్, భాస్కర్ గౌడ్, చెన్నపురం యాదయ్య, ప్రసాద్, రేపన లక్ష్మణ్, ప్రశాంత్, రాజు, శ్రీ రాములు, చెంబయ్య, కన్నియ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## 21తో 11....లెక్క కరెక్ట్ గా సరిపోయింది !

21 ఏంటి 11 ఏంటి అన్న డౌట్ రావచ్చు. కానీ ఎక్కడైనా నంబర్ తోనే గేమ్. అది కరెక్ట్ గా కుదిరితే రిజల్ట్ పక్కగా వస్తుంది. నంబర్ గేమ్ లో మ్యాజిక్ ఇదే. అందుకే ఇపుడు అంతా 21తో 11 అంటున్నారు. ఇంతకీ మ్యాటర్ ఏంటి అంటే ఏపీ నుంచి కూటమి తరఫున 21 మంది ఎంపీలు గెలిచారు. వారి మద్దతుతో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ కి 11 వేల 400 కోట్ల రూపాయల భారీ ఆర్థిక ప్యాకేజీ లభించింది. ఒక విధంగా అసాధ్యం సుసాధ్యం చేసింది 21 నంబరే. అంతే కాదు ఎపుడూ పొలిటికల్ మేథమెటిక్స్ నే దేనినైనా శాసిస్తుంది అనడానికి ఇదే మంచి ఉదాహరణ అంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ ఆర్థికంగా బలోపేతం కావడానికి కేంద్ర ప్రభుత్వం 11 వేల 400 కోట్ల రూపాయలను ప్రకటించడం నిజంగా అద్భుతం అని అంటున్నారు. ఈ మేరకు గురువారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది. దాంతో ప్రైవేట్ ఉరి కంబం మీద వేలాడుతుంది అనుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ శాశ్వతమైన ఊపిరిని పోసుకుని అద్వితీయ బలంతో ముందుకు దూసుకుపోయేందుకు మార్గం సుగమం అయింది. ఇదిలా ఉంటే విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఇంతటి భారీ ప్యాకేజిని సాధించడం ద్వారా ఏపీ ప్రభుత్వం అతి పెద్ద విజయమే సాధించింది అని అంతా అంటున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా జూన్ 12న ప్రమాణం చేసినప్పటి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. ఆయన ఎపుడు ఢిల్లీ పర్యటనకు వెళ్ళినా స్టీల్ ప్లాంట్ విషయం మీదనే ప్రధాని నరేంద్ర మోడీ అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో మాట్లాడుతూనే ఉన్నారు. ఇక కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి తో బాబు ఇదే విషయం మీద చాలా ఒత్తిడి పెట్టారు. మొత్తానికి కేంద్ర పెద్దల వద్ద బాబు పెట్టిన ఒత్తిడి పనిచేసింది. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ కి భారీ ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది అని అంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయానికి వస్తే నష్టాల అంపశయ్య మీద ఉంది. ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంటోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 7.3 మిలియన్ టన్నుల ఉక్కును కలిగి ఉన్నప్పటికీ ఎంతో విలువైన కర్మాగారంగా ఉన్నప్పటికీ అధిక నష్టాలే నమోదు అవుతూ వస్తున్నాయి. ఇక స్టీల్ ప్లాంట్ నష్టాలను ఒక్కసారి చూస్తే కనుక 2023-24లో రూ. 4,848.86 కోట్లు మరియు 2022-23లో రూ. 2,858.74 కోట్లుగా లెక్కలు చెబుతున్నాయి. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఉక్కు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కుమారస్వామి విశాఖ స్టీల్ ప్లాంట్ ని సందర్శించారు. ఆనాడు కేంద్ర మంత్రి ముందుకు వచ్చిన ప్రతిపాదనలు చూస్తే స్టీల్ ప్లాంట్ కష్టాలు ఆర్థిక నష్టాల నుంచి బయటపడేందుకు రూ.18,000 కోట్ల ఆర్థిక సహాయం అవసరమని నిర్ధారించారు. ఆ వెంటనే కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జీఎస్టీ బకాయిల కోసం రూ. 500 కోట్లు ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద రెండు విడతలుగా ముడిసరుకు సేకరణ కోసం రూ. 1,150 కోట్ల అత్యవసర సహాయాన్ని అందించింది. అయితే ఉక్కు కర్మాగారం లేచి నిలబడేందుకు అవసరమైన భారీ ప్యాకేజీ విషయం మాత్రం అలాగే ఉండిపోయింది. చివరికి అనేక చర్చలు జరిగిన తరువాత కేంద్రం రూ. 11,440 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీని ప్రకటించింది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ ట్రాక్ లోకి వచ్చేందుకు అవకాశాలు రెట్టింపు అయ్యాయి. ఈ విజయం పూర్తిగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వానికి ఇవ్వాల్సిందే అని అంతా అంటున్నారు. అంతే కాదు ఏపీ ప్రజలు విజ్ఞతతో కూటమికి ఇచ్చిన 21 ఎంపీ సీట్ల బలం పవర్ ఏంతో ఈ విధంగా తెలిసినట్లు అయింది. ఈ ఎంపీలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతివ్వడం ద్వారా ఏపీ ఇప్పుడు అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు చర్యలు తీసుకుంటోంది అని అంతా అంటున్నారు

## ,ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



రెడ్డిగూడెం జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి):యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రెడ్డిగూడెం ప్రధాన కూడలి లో ఉన్న ఎన్టీఆర్విగ్రహం వద్ద ఘన నివాళి కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప నాయకుడని.ప్రజల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు నిరుపేదల జీవితాలను మారుస్తూ ఎన్టీఆర్ ని సజీవంగా నిలిపాయని పేర్కొన్నారు.అనంతరం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి , కూటమి నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు పాల్గొన్నారు.ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ సేవలను గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.పరిసరాలు పూలమాలలతో అలంకరించబడిన ఈ కార్యక్రమం ప్రజా చైతన్యానికి వేదికగా నిలిచింది.

## చేతులు జోడించి మ్రొక్కెద!

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు
జ్ఞానమిచ్చిన గురుదేవులకు
చేతులు జోడించి మ్రొక్కెద!
కడుపునింపు అన్నదాతలకు
ఇల పారిశుద్ధ్య కార్మికులకు
వెలలేని వారి సేవలకు
చేతులు జోడించి మ్రొక్కెద!
మంచి చేసే మహనీయులకు
నిస్వార్ధ దేశభక్తులకు
సాటిలేని వారి సేవలకు
చేతులు జోడించి మ్రొక్కెద!
భారతమ్మ ముద్దు బిడ్డలకు
ప్రాణవాయువు
నిచ్చు తరువులకు
దాహార్తి తీర్చు చెరువులకు



చేతులు జోడించి మ్రొక్కెద!
సరిహద్దుల్లో సైనికులకు

**గద్వాల సోమన్న ,**
9966414680

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన టిడిపి నేత బుద్దా వెంకన్న





**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బడుగు, బలహీన వర్గాల కోసం యన్టీఆర్ టిడిపి స్థాపించారని ఎందరికో ఎన్టీఆర్ రాజకీయ అవకాశం ఇచ్చి ప్రోత్సహించారునాటి నుంచి నేటి వరకు టిడిపి కి బడుగు, బలహీన వర్గాలే ఆయువుపట్టని బుద్దా వెంకన్న అన్నారు. శనివారం విజయవాడలో బుద్దా వెంకన్న తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూయన్టీఆర్ స్థాపించిన తెదేపా విధానాలను ముందుకు తీసుకు వెళ్లిన నేత చంద్రబాబు అన్నారు.యన్టీఆర్ కు వారసుడు చంద్రబాబు అయితే.. ఆయనకి వారసుడు నారా లోకేష్ అన్నారు.అన్న యన్టీఆర్ స్త్రీల కు ఆస్తి లో సమాన హక్కు తీసుకు వచ్చారని గుర్తు చేశారు. నేడు తెదేపా నాయకత్వాన్ని,మమ్మలను కించ పరుస్తున్నారని టిడిపి నేతల పై లక్ష్మీపార్వతి చేసిన వ్యాఖ్యలు ను ఖండిస్తున్నామన్నారు.చంద్రబాబు ఎప్పుడూ కూడా లక్ష్మీపార్వతి పేరు కూడా ఎత్తలేదుయన్టీఆర్ కుటుంబ సభ్యురాలు అని చెప్పుకునే లక్ష్మీపార్వతి టిడిపి లో ఎందుకు ఉండలేదని ప్రశ్నించారు.టిడిపి ని భూస్థాపితం చేయాలని చూసిన జగన్ పార్టీ లో ఎలా ఉన్నావు.జగన్ తో చేతులు కలిపి చంద్రబాబు ను నీ నోటికి వచ్చినట్లు దూషిస్తావా అంటూ లక్ష్మీ పార్వతి పై బుద్దా నిప్పులు చెరిగారు. టిడిపి ని బీజం నాటింది యన్టీఆర్ అయితే... బతికించింది చంద్రబాబనిదశ దిశలా ప్రజల ఆదరణతో టిడిపి మరింత వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.చంద్రబాబు, లోకేష్ ల సారధ్యంలో టిడిపి ప్రజాదరణ పొందుతుందనిఈ పార్టీ కి భవిష్యత్తు లో నారా లోకేష్ నాయకత్వం వహిస్తారని బుద్దా జోష్యం చెప్పారు.

# పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకి ఘన నివాళులు

**పేద మహిళలకు చీరలను పంపిణీ చేసిన ఎంపీ కేశినేని చిన్ని**



**విజయవాడ పశ్చిమ జనవరి 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుజాతి ముద్దుబిడ్డ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం శనివారం చిట్టినగర్ సెంటర్లో 48వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చేతులమీదుగా పేద మహిళలకు చీరలను, పురుషులకు టవళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా ప్రజాపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు పేరాబత్తుల రమణను అభినందించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ పేద ప్రజల గుండెచప్పుడుగా స్వర్గీయ ఎన్టీ రామారావు నిలిచిపోయారని కొనియాడారు. బడుగు బలహీన ప్రజల ఆశాజ్యోతి గా నిలిచారని అన్నారు. ఎన్టీఆర్ బాటలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, 48 వ డివిజన్ తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము,భోగవల్లి నాగబాబు, మద్దినేని చెంచయ్య, ఎస్కే సుభాని, ఎస్కే నాగూర్, ఎండి అక్బర్, అడ్డూరి శంకర్, పిళ్ళా వెంకన్న, చొక్కర అప్పారావు, నేర్జి పోలయ్య, పొన్నాడ రాము, నేర్జి రామారావు, బోయల్ల కృష్ణ, ఎస్కే నూర్మి, రాయన రాజా, పేరా బత్తుల వీర కుమార్, తెలుగు మహిళ నాయకురాళ్ళు పేరా బత్తుల రాజేశ్వరి ,దాసరి నాగమణి, ఇలిపిల్ల లక్ష్మి, లింగం వాణి తదితరులు పాల్గొన్నారు.

# 44 డివిజన్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెదేపా నాయకులు

**పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రత్నకుమారి**





**విజయవాడ పశ్చిమ జనవరి 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు, 44 డివిజన్ టిడిపి అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. 44 డివిజన్లోని నాలుగు స్తంభాల సెంటర్, అలాగే లేబర్ కాలనీ మసీదు వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. పేద మహిళలకు చీరలను, అలాగే ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు నాగుల్ మీరా, ఎం ఎస్ బేగ్ కూడా పాల్గొని ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు, సత్యనారాయణ సింగ్, మంటి కోటేశ్వరరావు,బడుగు గణేష్, వెణుతురిమిల్లి శ్రీను, పిడుగు దుర్గారావు, గుంజ నాగరాజు, హరికృష్ణ, గుంజ ఏడుకొండలు, అంజిబాబు, గుంజ గుర్రాజ్, కట్టా సాంబయ్య, 44వ డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**





**కనిగిరి జనవరి 18 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని శనివారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ క్యాంప్ లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు, సినీరంగంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ గా పేరుగాంచి, రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా, తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు అని ఉభయ తెలుగు రాష్ట్రాలలో మండల వ్యవస్థను స్థాపించి, రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని, సంక్షేమ పథకాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండశెట్టి వెంకటరమణయ్య, జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు యలమందల రహీముల్లా ,టిడిపి పామూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ డివి మనోహర్, అడుసుమిల్లి ప్రభాకర్, బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, మొబీనా మౌలాలి,ఫత్తు మస్తాన్, మెంటా నరసింహారావు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో శనివారం 2వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

# పేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక చేయూత

**పేద వారిని ఆదుకోవడమే ఎన్టీఆర్ అర్పించే నిజమైన నివాళులు**



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అర్హులైన పేదలకు ఆర్థిక చేయూత అందించడమే మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు కి అర్పించే నిజమైన నివాళి అని 43 వ,డివిజన్ తెదేపా నాయకులు చాటి చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం 43 వ దడివిజన్ లో రాష్ట్ర కార్యదర్శి తెలుగు యువత షేక్ గాలిబ్ షాహిద్, పశ్చిమ నియోజకవర్గం టిడిపి బీసీ సెల్ సెక్రెటరీ బొప్పరాజు చెన్నయ్య, 43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాగం ఆత్మా రాము తో కలిసి షేక్ షబ్బీర్ కుమార్తె వివాహానికి రూ 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తమకు ఆర్థిక చేయూత అందించిన తెదేపా నాయకులకు షేక్ షబ్బీర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 37వ డివిజన్ లో పిళ్ళా సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**పేదలకు చీరల పంపిణీ చేసిన రాజు సోలంకి**



**విజయవాడ పశ్చిమ జనవరి 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం శనివారం 37వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిళ్ళాసుదర్శన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి చేతుల మీదుగా పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు సోలంకి మాట్లాడుతూ పేద ప్రజల హృదయాల్లో స్వర్గీయ ఎన్టీ రామారావు చిరస్థాయిగా నిలిచిపోయారని నివాళులు అర్పించారు. 37 డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. అలాగే 37వ డివిజన్లో వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పేర్ల వెంకట ప్రసాద్ త్వరలో రానున్నట్లు ప్రకటించారు. రెండు రోజుల క్రితం ఆయన ఎంపీ కేశినేని చిన్నిని కలవడం జరిగిందని, త్వరలోనే ఆయన చేరిక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అప్పల ప్రసాద్ , శెట్టి అప్పల బాబు, మరుపిల్ల తిరుమలేష్, అల్లాడ మురళి ,అడ్డూరి లక్ష్మి, అమరా మురళీకృష్ణ, అడ్డూరి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కే నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న , ఎమ్ ఎస్ బేగ్ , అలాగే పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘన నివాళులు అర్పించారు.అనంతరం 42 డివిజన్ వాసులకు చీరలు మరియు ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ నాయకులుముదిగొండ శివ, రెహమాన్ ,సత్యనారాయణ ,నజ్జు, హనుమంతరావు,రాధిక,స్రవంతి,సంధ్య, మల్లీశ్వరి,కోటి,శ్రీనివాసరెడ్డి,వెంకట్రావు,జస్వంత్,ప్రకాష్,శివ,వెంకీ, రమేష్, మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఘన నివాళులు అర్పించారు..

## స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ తో పరిసరాల పరిశుభ్రత



**ఇబ్రహీంపట్నం, జనవరి 18 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని గుంటుపల్లి, మూలపాడు గ్రామాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించారు. జనవరి నెల థీమ్ కొత్త సంవత్సరం - క్లీన్ స్టార్ట్ లో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛత ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన క్యాంపెయిన్ చేపట్టారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, మూలపాడు సర్పంచ్ చింతల భూలక్ష్మి, ఎంపీడీవో సునీత శర్మ, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, గుంటుపల్లి, మూలపాడు పంచాయతీ కార్యదర్శులు జి.మునేశ్వర రావు, పి.అనిల్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్టే నగరాన్ని కూడా మరింత పరిశుభ్రంగా ఉంచాలి

- ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు
- నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత- రాయన భాగ్యలక్ష్మి, నగర మేయర్
- మన ఆరోగ్యం నగర పరిశుభ్రతతో కాపాడుకుందాం- గద్దె రామ్మోహన్ రావు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు
- నగర పరిధిలోని 64 వార్డులలో విస్తృతంగా చేపట్టిన స్వచ్ఛ దివస్ - డాక్టర్ డి చంద్రశేఖర్, నగర ఇంచార్జి కమిషనర్









**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మన ఇంటిని ప్రతిరోజు పరిశుభ్రంగా ఎలా ఉంచుకుంటున్నామో అలాగే పరిసరాలని నగరాన్ని అంతకంటే ఎక్కువగా పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అన్నారు, ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా సూచనలతో విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ శనివారం నగర పరిధిలో గల 64 వార్డులలో విస్తృతంగా స్వచ్ఛత దివస్ ను నిర్వహించారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, పశ్చిమ నియోజకవర్గం భీమనవారి పేటలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మారుతి కో–ఆపరేటివ్ కాలనీ లో గద్దె రామ్మోహన్ రావు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత దివస్ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్వచ్ఛత మీద చైతన్యం కలిగిస్తూ, ప్రజలను శుభ్రత పట్ల కట్టుబడి ఉండాలని ప్రోత్సహించారు.ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ద్వారానే మన విజయవాడను ప్రగతిశీల నగరంగా, శుభ్రమైన నగరంగా మార్చగలుగుతాం అన్నారు. ఈ కార్యక్రమం మన సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. స్వచ్ఛత దివస్ సందర్భంగా నగర పరిశుభ్రత కొరకు తాము ప్రతిజ్ఞ చేస్తూ, అక్కడ వచ్చిన వారిని ప్రతిజ్ఞ చేయిస్తూ నిత్యం వ్యర్థాలు పడే ప్రదేశంలో రంగులు వేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. చేతితో చీపురు పట్టుకుని ప్రదేశాలను పరిశుభ్రపరిచారు, దోమలను నియంత్రించేందుకు ఏలూరు కాలువలో డ్రోన్ నడిపి ఎమెల్ ఆయిల్ స్ప్రే చేసి స్వచ్ఛత దివస్ సందర్భంగా తమ వంతు బాధ్యత నిర్వహించానని తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛత మన అందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నగరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దాలని, విజయవాడ నగరపాలక సంస్థ వారితో సహకరించాలని, వ్యర్థాలను కేవలం చెత్తబుట్టలోనే వేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం, మన పిల్లల భవిష్యత్తు కోసం శుభ్రతను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వలన ఆయురారోగ్యాలతో ఉండొచ్చని, మన భావితరాలకు మనం ఇవ్వగలిగినది ఏదైనా ఉందంటే అది కేవలం స్వచ్ఛతతో కూడిన పరిశుభ్రమైన నగరం అని అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 వార్డులలోను విస్తృతంగా స్వచ్ఛత దివస్ ని నిర్వహించి, 286 సచివాలయ పరిధిలో కూడా నిత్యం వ్యర్థాలు పేరుకుపోయే ప్రదేశాలను పరిశుభ్రపరిచి వాటిని అందంగా తీర్చిదిద్దుతున్నామని, డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను పూడికలను తీసి డ్రైనేజ్ ప్రవాహాన్ని నిరంతరాయంగా వెళ్ళేటట్టు చూస్తున్నారని, నగరంలో నిత్యం వచ్చే వివిధ రకాల డెబ్రీస్, చెట్ల వ్యర్థాలు ప్రతి సచివాలయం పరిధిలో సిబ్బంది ప్రజల సహకారంతో పరిశుభ్రపరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, ఆర్ డి ఓ చైతన్య కుమార్, కార్పొరేటర్ల దేవినేని అపర్ణ, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


## సంక్రాంతి సంబరాలు ముగింపు సందర్భంగా మూడు వేల మందికి అన్న ప్రసాదం పంపిణీ





**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మధురా నగర్లో వైభవంగా శ్రీశ్రీఅంకమ్మతల్లి సన్నిధిలో ఈ నెల 13 నుంచి 18 వరకూ సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వ హించారు. విజయవాడసెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మధురానగర్లోని శ్రీ శ్రీ అంకమ్మతల్లిశక్తి పీఠంలో సంక్రాంతి సంబరాలు వైభవంగానిర్వహించిన ఈ వేడుకలు ముగింపు సందర్భంగా శనివారం మూడు వేల మంది అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. పీఠాధిపతిడాక్టర్ లయన్ ఏ శరబందిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు, సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు, తనకు వెన్నంటి ఉన్న హితులకు, సన్నిహితులకు ముఖ్యంగా మహిళా భక్తులకు ఆలయవ్యవస్థాపకులు, పీఠాధిపతి ఏ శరబందిరావు కృతజ్ఞతలు తెలిపారు.

## 47 వ,డివిజన్ లో నందమూరి తారక రామారావు కి ఘన నివాళులు





**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదాన్ని ప్రపంచ వ్యాప్తంగా వినిపించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం 47 వ డివిజన్ కేఎల్ రావు నగర్ లో. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్ బేగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వాహకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి మక్కిన భాస్కర్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, డివిజన్ తెలుగు యువత అధ్యక్షులు గడ్డిపాటి కిరణ్ తదితరులు మరణం లేని జననం పొందిన అన్న నందమూరి తారక రామారావు వర్ధంతికి వారిని స్మరించుకుంటూ ప్రతి ఏటా సుమారు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని బట్టి పార్టీ మీద వారికున్న అభిమానాన్ని అర్థం చేసుకోవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. డివిజన్ సీనియర్ నాయకులు. దారా సైదులు, బీసీ నాయకులు కానుల్ల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు, ఎస్ కే జిలాని, ఎస్ కే భాష, సయ్యద్ అహ్మద్, కంబాల దుర్గారావు, చిలకా రాంబాబు, మరిపిళ్ళ దుర్గారావు, మల్లెపు రాజు, రెడ్డి చర్ల అశోక రాజు, చిత్తూరి పవన్, తోపాటు నియోజకవర్గంలో వివిధ హొదాలో ఉన్నటువంటి పార్టీ నాయకులు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచాలని చాటి చెప్పిన మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ కారణజన్ముడు

**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కరణజన్ముడని పలువురు వక్తలు కొనియాడారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కారణజన్ముడు, యుగ పురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా, పశ్చిమ నియోకవర్గం - 46, 47 వ డివిజన్ల లో స్థానిక సీనియర్ నాయకులు గుర్రం కొండా , నాగోతి రామారావు ఆధ్వర్యంలో కలరా హాస్పిటల్ సెంటర్ దగ్గర అన్న నందమూరి తారక రామారావు కి ఘన నివాళిలుఅర్పించారు.. ఈ కార్ర్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న , మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా చేతుల మీదుగా షుమారు 150 మంది మహిళలకు జాకెట్ ముక్కలు , పండ్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఖాజా రహంతుల్లా, 46 వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్, క్లస్టర్ ఇన్చార్జి పోతినేడి లోకేష్, సెక్రెటరీ ధనాల శ్రీనివాస్, పాలవాయి దాసు, బీజేపీ నాయకులు పట్నాయక్ , బుడ్డి, శ్రీనివాస్ నాయక్ తదితరులు , టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వాహనదారులకు ఉచిత హెల్త్ చెకప్

## పోలీస్ శాఖ, ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు




**మచిలీపట్నం జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ, ఐక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాహనదారులకు, డ్రైవర్లకు శనివారం పోలీస్ కల్యాణ మండపం నందు ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో, కార్ , లారీ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వీవీ నాయుడు, నగర డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్, వాటర్ వెహికల్ జిల్లా అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ వివి నాయుడు మాట్లాడుతూ రోడ్లు భద్రతలో భాగంగా వాహనదారులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం హర్షనీయమన్నారు. అనుక్షణం వాహనాలు కండిషన్ లో ఉన్నాయా లేవా అని చూసుకుంటారు కానీ వాహనాలకే కాదు డ్రైవర్ల హెల్త్ కండిషన్ కూడా చూసుకోవాలని హెల్త్ కండిషన్ బాగుంటేనే వాహనాలు నడపగలమని అన్నారు. ప్రతి ఒక్కరు కంటి, హృదయ సంబంధిత పరీక్షలు ,క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం వల్ల డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవచ్చు అన్నారు. వాహనదారులు అందరూ ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. వాహనదారులు బయటకు వచ్చే సమయంలో పది నిమిషాలు ముందే బయలుదేరాలని ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అనుకోకుండా ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ సురక్షితంగా ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ సందర్భంగా ఐక్యం ఫౌండేషన్ ఆకూరి శ్వేత మాట్లాడుతూ బిజీ లైఫ్ లో ఉరుకులు పరుగుల ప్రపంచంలో వాహన డ్రైవర్లు ఎంతోమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ముఖ్య పాత్ర పోషిస్తారని అలాంటి డ్రైవర్ లు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఐక్యం ఫౌండేషన్, పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ హెల్త్ చెకప్ కి వచ్చిన డ్రైవర్లు తమ హెల్త్ కండిషన్ ఏ విధంగా ఉందో ఉచితంగా తెలుసుకునేందుకు మంచి అవకాశం అన్నారు. డ్రైవర్ల ఆరోగ్యం బాగుంటేనే ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి శివకుమార్, ఎస్సై వెంకటేశ్వరరావు, ఆంకాలజిస్ట్ డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ పూర్ణచంద్రావు, ప్రణవ్ ద క్యాపిటల్ హాస్పిటల్స్, పవన్ కుమార్ ఎంఎస్ ఆర్తో, నాగమణి రెటీనా సెంటర్ మచిలీపట్నం డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు



## కార్యాలయంలో ఫైల్స్ వదిలి చీపుర్లు పట్టిన పౌర సరఫరా శాఖ అధికారులు





**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పౌర సరఫరా శాఖ అధికారులు శనివారం కార్యాలయంలోని పై ళ్లను వదిలేసి చీపుర్లు పట్టుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి, సహాయ పౌర సరఫరా అధికారి 1,2, 3 మరియు కార్యాలయ సిబంది మొత్తం స్వచ్ఛా ఆంధ్ర. స్వచ్ఛా దివాస్ కార్యక్రమంలో చీపుర్లు పట్టుకుని రోడ్లు ఎక్కారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయం మొత్తం సుబ్ర పరచారు.ఆలాగే పనిలోపనిగా తమ తమ కార్యాలయాల ముందున్న రోడ్లు కూడా శుభ్రం చేశారు.

## అమృతమూర్తికి కుసుమాంజలి ఘటించిన బేబీ సరోజినీ



**గుంటూరు జనవరి 18 (వార్తాప్రభ ప్రతినిధి) :-** ఆంధ్రుల ఆరాధ్య దైవసంభూతులు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత శక్తి వంతుడు, నవరస నట సార్వభౌమ చక్రవర్తి, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని నిత్య సామాజిక సేవా భావతత్పర్యురాలైన గాయకోటి బేబీ సరోజినీ లక్ష్మీపురం లో ఆ మహానుభావుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా సరోజినీ మీడియాతో మాట్లాడుతూ యన్.టి.ఆర్ చిరస్మరణీయుడని నిరంతరం ప్రజా బాగోగులు గురించే అన్వేషించేవారని వారి స్ఫూర్తి దాయకంతో యావన్మంది ఉత్సాహ భరితంగా మెదులుతూ అణగారిన అభాగ్యులకు అంకిత భావంతో సేవ చేసే తత్వాన్ని అవలంబి తారక రామారావు ఆశయాలను ప్రజలలో నెరవేర్చిననాడే యన్.టి.ఆర్ ఆత్మకు న్యాయం చేకూర్చినవారమౌతామని తెలిపారు.

## యువ శాస్త్రవేత్త జడగం రమేష్ ను అభినందించిన సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇస్రో ఇటీవల నిర్వహించిన పరీక్షలో అఖిలభారత స్థాయిలో తొమ్మిదో ర్యాంకు సాధించి శాస్త్రవేత్తగా ఎంపికైన యువ కెరటం జడగం రమేష్ ను ఎమ్మెల్యే సుజనా చౌదరి అభినందించారు. తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రమేష్ వారి తల్లిదండ్రులతో కలిసి సుజనా చౌదరి ను కలిశారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన రమేష్ తండ్రి శ్రీనివాసులు(బాల) డ్రైవర్ కాగా తల్లి రామలక్ష్మి టైలర్ గా పని చేస్తున్నారు. వారి తల్లిదండ్రులను సుజనా చౌదరి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తేజం పురస్కారం అందుకోనున్న గుడివాడ నివాసి డా"పుల్లేటికుర్తి

**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి.ఎస్.వి. శ్రీనుబాబు ను తెలుగుతేజం పురస్కారం వరించింది. సమీక్షకుడిగా, కవిగా, రచయితగా, సామాజిక వేత్తగా అటు సాహితీ రంగంలోనూ, ఇటు విద్యా రంగంలోనూ రాణిస్తున్న డాక్టర్ శ్రీనుబాబు ను తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం%a%వరల్డ్ పోయెట్రీ అకాడమీ, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ లు సంయుక్తంగా అందిస్తున్న తెలుగు తేజం పురస్కారానికి ఎంపిక చేసి ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు ఆయా సంస్థల అధ్యక్షులు సి.కే.వి. రావు కె. రాఘవేంద్ర లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదికకు గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ తాను చేస్తున్న సాహిత్య పరమైన కృషి, సామాజిక పరమైన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని కి ఎంపిక చేసి, తెలుగు తేజం బిరుదు ధృవీకరణ పత్రం, జ్ఞాపికతో పాటుగా పదివేల రూపాయల నగదు పారితోషకాన్ని అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ పురస్కారం తనపై బాధ్యతలు మరింత పెంచిందనీ, జనవరి 21 వ తేదీన శ్రీ కౌతా పూర్ణచంద్ విలాస్ కళావేదిక, విజయవాడలో జరిగు ప్రధానోత్సవ సభలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనున్నట్లు డాక్టర్ శ్రీనుబాబు తెలిపారు. విజయానందిని కలం పేరుతో రచనలు చేస్తూ పలువురి సాహితీ వేత్తల మన్ననలను పొందిన డాక్టర్ శ్రీనుబాబు గతంలో పలు ప్రముఖ సంస్థల నుండి వివిధ పురస్కారాలను, నగదు బహుమతులను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో పొందడమె కాకుండా మూడు మార్లు వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించడం విశేషం. సామాజిక ఇతివృత్తాలే కవిత వస్తువుగా, 'లిఅంకురార్పణ'లి పేరుతో రచనలు చేసి కవితా సంపుటిని గ్రంథ రూపంలో ప్రచురించడం గమనార్హం. తన రచనలు సామాన్యుల సహితం వారి నాలుకలపై నిత్యం నాట్యమాడే విధంగా ఉండడమే తన లక్ష్యమనీ ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనుబాబు అన్నారు. తనపై నమ్మకం ఉంచి శ్రీశ్రీ కళా వేదికలో జాతీయ కార్యదర్శి గా సముచిత స్థానాన్ని కల్పించి, సాహితీ సరస్వతీ సేవ చేసుకునే అవకాశం కల్పించిన చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కు, కన్వీనర్ కొల్లి రమావతి కి, డాక్టర్ శ్రీనుబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ శ్రీనుబాబు తెలుగుతేజం పురస్కారానికి ఎంపిక కావడం పట్ల శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి అధ్యక్షులు జి. ఈశ్వరీ భూషణం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారథి, ఇతర సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర కరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, డైరెక్టర్స్ డాక్టర్



జి.వి.ఎస్.ఎన్. ఆర్.వి. ప్రసాద్, డాక్టర్ ఎం. కామరాజు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ, ముంతా వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు కోసూరి రాజశేఖర్, భవిరి శంకరనాథ్, భవిరి రవి, గుడివాడ పట్టణ సాహితీ వేత్తలు, వసుధ బసవేశ్వర రావు వంగిపురపు రాఘవాచారి, డి.ఆర్.బి. ప్రసాద్ సాహితీ ప్రముఖులు తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మానవసేవే మాధవసేవ అని భావించి ఆర్థిక సహాయం చేసిన వెంకటేష్



**కనిగిరి జనవరి 18 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అంకాలమ్మ వీధికి చెందిన పత్తి అంకయ్య నోటి సంబంధిత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్న విషయం తన మిత్రుల ద్వారా తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించి మానవసేవే మాధవ సేవగా భావించి 5,116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, నక్క తిరుపతయ్య, ఇండ్ల నరసింహారావు, పుప్పాల రామ్మూర్తి, జంతిక శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందాం



● మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలిపట్నం జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక 3వ డివిజన్ మాచవరం(జోశ్యుల వారి తోట)లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం వద్ద చీపురు పట్టి పరిశుభ్రం చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడిన వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు



గేద్దామన్నారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. గత అక్టోబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నం పర్యటనలో స్థానిక డంపింగ్ యార్డ్ ను సందర్శించి, దీనిని సుందర పార్క్ గా తీర్చిదిద్దేందుకు 13 కోట్ల రూపాయలు అందించారన్నారు. ప్రతిరోజు సేకరించే చెత్త రోజుకు సుమారు 90 మెట్రిట్ టన్నుల చెత్తను సెగ్రిగేట్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరు 3వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ కూటమి నాయకులు బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మనందరం బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదామని ప్రతి నియోజకవర్గం, ప్రతి ఇంటిలో కూడా పాటించాలని, మన తరం, రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందిద్దాం అన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కి నివాళులు అర్పించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి





**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోఎన్టీఆర్ సర్కిల్ లో వున్న ఎన్టీఆర్ విగ్రహంకి పూల మాలలు వేసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురధేశ్వరి ఘనంగా నివాళు లర్పించారు. బీజేపీ రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మరణం లేని జననం యుగపురుషులు ఎన్టీఆర్ ది దగ్గుబాటి పురంధేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుమాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ దిమరణం లేని జననం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి అన్నారు.ఏ రంగంలో వున్న ఆ రంగానికి వన్నె తెచ్చిన ఆయన చలన చిత్రం లో కేవలం రంగులు వేసే వారీగా మాత్రమే గుర్తింపు వుండేది కానీ ఎన్టీఆర్ సినీ రంగంలోకి అడుగు పెట్టిన తరువాత సినీ చరిత్రకి కొత్త గుర్తింపు తెచ్చారని ఆమె అన్నారు. అలానే రాజకీయాల్లో కూడా తన కంటూ కొత్త చరిత్ర రాశారు .మహిళల కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారు పేదల కోసం రెండు రూపాయల కి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మాండలిక వ్యవస్థను తీసుకువచ్చారని ఆయన చేసిన సంస్కరణలు గుర్తు చేశారు. ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు, ఆంధ్రుల ఆత్మ గౌరవం తీసుకువచ్చారు.జన్మ జన్మకి ఆయనకే కూతురిగా పుట్టాలి అని కోరుకుంటున్నానన్నారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, బిజెపి నేతలు కిలారు దిలీప్, భోగవల్లి శ్రీ ధర్,కోలపల్లి గణేష్,మాదల రమేష్,పోతం శెట్టి నాగేశ్వరరావు,బుల్లబ్బాయ్, పట్నాయక్, సునీత, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**పొదలకూరు జనవరి 18 (వార్తాప్రభ)** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని టిడిపి శ్రేణులు పొదలకూరులో శనివారం ఘనంగా నిర్వహిం చారు.పట్టణంలోని పంచాయతీ బస్టాండులో ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు.పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన ఎన్నో పథకాలను నాయకులు గుర్తు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు బక్కయ్య నాయుడు మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల వ్యవధిలోనే అధికారంలోకి వచ్చారని పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కోడూరు భాస్కర్ రెడ్డి పులిపాటి రత్నం నాయుడు మైనారిటీ నాయకులు జమీర్ భాషా ఖాదర్ ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**రెడ్డిగూడెం జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:రెడ్డిగూడెం మండలం కేంద్రంలో మన్నెశ్రీ, జయకుమార్, సుకుమార్ ల జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో యువకులకు, మహిళలకు గత రెండు రోజులుగా జరిగిన షటల్, క్యారమ్స్, టెన్నికాయిట్, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి శనివారం నాడు ప్రైజ్ మనీ బహుమతులను అందజేశారు. ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళల విభాగంలో కబడ్డీ మొదటి బహుమతి అశ్విని, రత్న టీం, రెండో బహుమతి విజయలక్ష్మి, స్వప్న టీం, టెన్నికాయిట్ లో మొదటి బహుమతి అశ్విని, నిరీష టీం, రెండో బహుమతి అపర్ణ జ్యోతి టీం, పురుషుల విభాగంలో షటిల్ మొదటి బహుమతి చాట్ల అశోక్, వీరయ్య టీం, రెండో బహుమతి బండపల్లి ప్రేమ్ కుమార్, రాకేష్ టీం. క్యారమ్స్ లో మొదటి బహుమతి చాట్ల సువర్ణరావు, అశోక్ టీం, రెండో బహుమతి మల్లాది శ్రీను, వీరాస్వామి గెలుపొందారు వారికి శనివారం నాడు మన్నె శాంతి కుమార్, చాట్ల ఆదియ్య, మన్నె ఋషిమ్మ చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేశారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్-పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేదలు కార్పొరేట్ వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు సీఎం సహాయనిది కింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. శనివారం తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీలను లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. పెజ్జోని పేటకు చెందిన పోతురాజు మణి కు వెన్నెముక శస్త్ర చికిత్సకు అవసరమైన రూ 1లక్ష విలువజేసే ఎల్వోసీ ను లబ్ధిదారునీ కుటుంబ సభ్యులకు అందజేసారు. ఎమ్మెల్యే చొరవతో సాయం అందడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు ప్రపంచం మెచ్చిన తిరుగులేని నాయకుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్....

*తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా*



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర తెదేపా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా కార్యాలయం ఖిద్మత్ ఘర్ లో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోఅధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొని నందమూరి తారక రామారావు కి నివాళులు అర్పించారు. అనంతరం పేద మహిళలకు మొహమ్మద్ ఫతాఉల్లా చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదే శం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతాఉల్లాహ్ మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు మార్మోగుతూనే ఉంటదని ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు ఎన్ టి ఆర్ అంటే ఒక ప్రభంజనం ఎన్టీఆర్ అంటే ఒక విప్లవం ఎన్టీఆర్ అంటే ఒక చరిత్రని అన్నారు. ఎన్టీఆర్ సినీ ప్రపంచంలోనే కాదు నిజజీవితంలో కూడా కథానాయకుడే అని అన్నారు .ఎన్టీఆర్ అనేకమంది బీసీ ఎస్టీ ఎస్టి మైనారిటీ నాయకులకు రాజకీయ అవకాశాలు ఇచ్చిన నాయకుడని పేద ప్రజల పాలిట ఒక అన్నలాగా నిలబడిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు .అలాగే ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు తర్వాత నారా లోకేష్ ముఖ్యమంత్రి కాబోతున్నారని లోకేష్ ముఖ్యమంత్రి కావాలని ప్రజల ఆకాంక్ష అని ముహమ్మద్ ఫతాఉల్లాహ్ అన్నారు.తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా మాట్లాడుతు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని, మహిళలకు ఆస్తి హక్కును కల్పించిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తెలుగు మహిళలకు సముచిత గౌరవం లభించిందని అన్నారుఈ కార్యక్రమంలో 54 55 డివిజన్ అధ్యక్షులు సయ్యద్ సలీం, మొహమ్మద్ జాహిద్, పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు తమీం అన్సార్,పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బంక నాగమణి,నాయకులు శంకర్ , రేష్మా, తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ కు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,జనవరి 18 (వార్తాప్రభ)** :ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళీలు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్,నర్సింహ రెడ్డి నేడు టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్,నాగేశ్వరరావు,కనకమామిడి నరేందర్ గౌడ్,కొడాలి శ్రీధర్,రాజేష్,నల్లమల రమేష్,వేమూరి సాంబశివరావు,యాలమంచి ఉదయ్,రవి కుమార్ గౌడ్,తలారి రమేష్,ఎస్ఆరకె చౌదరి,కావూరి వినయ్,శశికాంత్,శివ,స్వరూప్,కావూరి మధు'సురేష్,ఆనంద రావు,రాము,వాసు,నర్సింహ రావు,వంశీ,ప్రభాకర్ రావు,భరత్,శివనంద్ రెడ్డి,సురేష్,వెంకటేష్,లక్ష్మీ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన బిఆర్పిఎస్ నిర్వాహకులు



**జవహర్ నగర్, జనవరి,18:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్ ని శనివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ కి జ్ఞానమాల వేసి. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు , ఆదేశిక సూత్రాలను, సమాజానికి తెలియజేయడమే భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాకారుడు గద్దం గిరి, బి ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదె రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం పై శిక్షణా కార్యక్రమం

*కిషోరి బాలబాలికలకు ప్రభుత్వం అండగా ఉంది...ఐసిడిఎస్ సిడిపిఓ సునీలత*







**చేజర్ల జనవరి 18 (వార్తాప్రభ)** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ సునీలత పర్యవేక్షణలో ఎంపీడీవో సమావేశ మందిరము నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలలిత డిప్యూటీ తహశీల్దారు మస్తానయ్య చేజర్ల పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మెహతాబ్ చిత్తలూరు పిహెచ్ఎన్ విమలకుమారి ద్వితీయ విద్యాశాఖ అధికారి డి.మస్తానయ్య వన్ స్టాప్ సెంటర్ నుంచి లీగల్ అడ్వైజర్ ప్రశాంతి కేస్ వర్కర్ సాధన మరియు అంగనవాడి సెక్టార్ సూపర్వైజర్లు సిహెచ్ సురేఖ రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెస్కేలు ఏఎన్ఎంలు వెల్ఫేర్ అసిస్టెంట్ అంగన్వాడీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు ఈ కిషోరి వికాసం అనే శిక్షణలో పాల్గొనడం జరిగింది.ఐసిడిఎస్ సిడిపిఓ సునీలత మాట్లాడుతూ దేశ జనాభాలో 11-18 సంవత్సరముల వయస్సుగల కిషోర బాల బాలికలు 20 శాతం ఉన్నారని వారికి తగిన అవగాహన లేక ఇబ్బందులకు గురి అవుతు న్నారు.అందువలన వారిలో చైతన్యం పెంపొందించి విద్యావంతులుగా ఆరోగ్య వంతులుగా ఉంటూ తగిన భద్రత పొందగలరన్న లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం రూపొందించింది.ఈ శిక్షణ పొందిన వారు గ్రామ మండల స్థాయిలో 18 సంవత్సరాల లోపు వారందరికీ తగిన అవగాహన కల్పించాలని వారు సూచించారు.సఖి వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ ఎన్ ప్రశాంతి బాలవివాహాల నిరోధక చట్టం 2006 మహిళలకు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ల గురించి 1098 181 112 పోక్సో పోష్ మాట్లాడుతున్న చట్టపరమైన రక్షణ సహాయ వ్యవస్థలపై మరియు కిషోరి వికాసం గురించి అవగాహన కల్పించారు.అలాగే కేస్ వర్కర్ జి.సాధన మాట్లాడుతూ నాణ్యమైన విద్య నైపుణ్య ఉపాధి సంపూర్ణ ఆహారం ఆరోగ్యము లింగ వివక్షత కౌమారదశలో ఎదుర్కొంటున్న సమస్యలు వివరించడం జరిగింది.

## తెలుగుజాతి ఇలవేల్పు స్వర్గీయ ఎన్టీఆర్. - పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ.



**కూకట్ పల్లి, జనవరి18 (వారా _ప్రభ)**:తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ,నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి అరికెపూడి గాంధీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న నందమూరి తారక రామారావు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు,శ్రేయభిలాషులు, మిత్రులు,నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ భద్రతా ఏర్పాట్లను సమీక్షించుకుని మెరుగుపరుచుకోవాలి- సీపీ సుధీర్ బాబు

*సీసీటీవీ కెమెరాల ద్వారా, ఇతర ఆధునిక టెక్నాలజీ తోడుతో బ్యాంకు దోపిడీలు, దొంగతనాల వంటి నేరాలను నివారించవచ్చు.*





**మల్కాజిగిరి :జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయపర్తి, బీదర్, మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి మరియు బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి ఈరోజు నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి సుధీర్ బాబు రాచకొండ పరిధిలోని అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు, ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని, వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. అయితే రాయపర్తి, బీదర్, మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత యొక్క బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపు లోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు, అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతం అవుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఇటీవలి ఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులను తమ అధికారులు సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించినట్టు పేర్కొన్నారు. నాణ్యత లేని బ్యాంకు భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు, లాకింగ్ వ్యవస్థ, సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా లేకపోవడం లేదా అసలు నియమించుకోకపోవడం, పాత కాలం నాటి అలారం వ్యవస్థ, సీసీటీవీలు లేకపోవడం, డేటా ఫుటేజ్ సింగిల్ బ్యాకప్ మాత్రమే ఉండడం వంటి లోపాలు కలిగిన బ్యాంకులను గుర్తించి, తీసుకోవలసిన చర్యలను కమిషనర్ బ్యాంకుల ప్రతినిధుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ బ్యాంకుల ప్రతినిధులకు భద్రతా పరమైన మౌలిక సదుపాయాల గురించి పలు విలువైన సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో అవసరమైన అన్నిచోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని, దొంగతనాల వంటి నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడటమే కాక బ్యాంకు దోపిడీల వంటి తీవ్రమైన నేరాల పరిశోధనలో సీసీటీవీ ఫుటేజ్ అతి ముఖ్యమైన సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బ్యాంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, క్యాష్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లతో సహా అన్ని ముఖ్యమైన ప్రాంతాలను కవర్ చేసేలా 24/7 పనిచేసే సీసీటీవీ కెమెరాలు అమర్చాలని, ఫుటేజ్ క్లౌడ్ నిల్వ (ప్రత్యామ్నాయ నిల్వ) ఉండేలా చూసుకోవాలని, బ్యాటరీతో పనిచేసే స్టోరేజ్ కలిగిన రహస్య కెమెరాలను అమర్చాలని సూచించారు. తెలంగాణ ప్రజా భద్రతా చట్టంలో నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ట్రెజరీ యొక్క సాంకేతిక భద్రత ఆర్ బీ ఐ సూచించిన కనీస ప్రమాణాల కంటే తక్కువగా ఉండకూడదని పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు నిరోధించడానికి కిటికీలకు గ్రిల్స్ ఉండాలని, వాహన దాడులను నిరోధించడానికి కంచెలు, గేట్లు, బొల్లార్డ్‌లు మరియు వాహన బారికేడ్‌ల వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనధికారిక యాక్సెస్ నిరోధించడానికి ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, నూతన భద్రతాపరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. తమ బ్యాంకులను సైబర్ నేరగాళ్ళ నుంచి రక్షించుకోవడానికి తమ సాఫ్ట్వేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని అంతేకాకుండా సూచించారు. ఏటీఎంలలో డబ్బు నింపే వాహనాలకు రక్షణగా నిర్దేశిత నియమాలకు అనుగుణంగా శిక్షితులైన సిబ్బందిని కాపలాగా పంపాలని ప్రత్యేకంగా సూచించారు. బ్యాంకుల భద్రత కోసం పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అవాంచిత సంఘటనలు తమ దృష్టికి రాగానే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటి 1 రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్బి రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం రాజకీయ పార్టీ స్థాపించిన ఎన్ టీ ఆర్..



**పెనుగంచిప్రోలు,జనవరి 18 (వార్తాప్రభ) :** ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం రాజకీయ పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వ్యక్తి ఎన్ టీ ఆర్ అన్ని పలుపురు వ్యక్తులు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు మండలం లో శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో స్వ ర్గీ య నందమూరి, తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా పెనుగంచిప్రోలు లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, పాత సినిమా హాల్ సెంటర్ లో వున్న ఎన్ టీ ఆర్ విగ్రహం కు పడమర బజార్ దళిత వాడ లో కోతి గుడ్డి సెంటర్, తూర్పు దళిత వాడల్లో ఎన్ టీ ఆర్ సర్కల్ వద్ద వున్న ఎన్ టీ ఆర్ విగ్రహా ల కు చిత్ర పట్టలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు, ఈ సందర్భంగా మాజీ ఎం పి పి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేనిగేవే, గోపాల కృష్ణ మూర్తి, మాజీ జెడ్ పి టి సి గజ్జి. కృష్ణ మూర్తి, ఆలయ మాజీ చైర్మన్ కర్ల. వెంకటనారాయణ, మాట్లాడు తూ ఎన్ టీ ఆర్ నిరుపేదల ఆశా జ్యోతి బడుగు బలహీన వర్గాల గుండెల్లో దేవుడు గా వున్నాడని అన్నారు,సినీ రంగం లో ముందు తరాలకు గుర్తు ఉండేలా శ్రీ కృష్ణుడు, రాముడు, పలు దేవతల పాత్రాలల్లో ప్రజల మనస్సుల్లో దేవుడుగా స్థానం సంపాదించారు,సమాజమే దేవాలయం ప్రజలే నాదేవుళ్ళు అంటూ రాజకీయం గా తెలుగుదేశం పార్టీ పెట్టి తొమ్మిది నెలలల్లో 45 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నీ డిపాజిట్లు కోల్పోయే లా చేసి అఖండ మెజారిటీ తో గెలిసి ముఖ్య మంత్రి అయిన ఘనత ఒక ఎన్ టీ ఆర్ కే దక్కుతుంది అని యావత్ దేశంలో ఎక్కడ లేని విధం గా పేదవారికి కేజీ బియ్యం రెండు రూపాయలకు అందజేశారని, రైతాంగం కోసం భూమి శిస్తు రద్దు చేసి 50/ రూపాయలకే హా ర్స్ పవర్ కరెంట్, ఆడవా రికి ఆస్తిలో సమానహక్కు, మహిళలకోసం పద్మావతి యూ ని వర్శిటీ స్థాపన గురుకుల విద్యా విధానం ప్రారంభం చేశారు, కడుపున పుట్టిన సంతానం వారికి మందు బిళ్ళలు కూడ తేవడం లేదని ఒక కుటుంబం తెలిపిన విషయం దృష్టిలో ఉంచుకో న్ని ప్రతి నెల వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు నెలకీ 35/ రూపాయలు పింఛన్ ప్రారంభం చేశారు అదే ఇప్పుడు నెలకు 4 వేలు అయినదని అన్నారు,ప్రజల కు అందుబాటులో కీ ప్రజల వద్ద కు పాలన ఉండేందుకు మండల వ్యవస్థ తీసుకు వచ్చి కరణం వ్యవస్థ రద్దు చేశారు,ఎన్ టీ ఆర్ ఓ సోషల్ రి పార్మర్, సోషల్ ఇంజ నీర్, ప్రజల గుండె చ ప్పుడు తెలిసిన హ్యూమనిస్ట్, అధికారం లో ఉండి పేదలకోసం ఆలోచించే కమ్యూనిస్ట్ అన్ని సూర్య చంద్రులు ఉన్నంత కాలం ఎన్ టీ ఆర్ చరిత్ర అజ రామరం ఆ యు గ పురుషుడు, ఆ మహనీయుని 29 వ వర్ధం తి ని మన మండలం లో వాడ వాడల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు జరుపుకుంటున్నారని తెలిపారు, అలాగే నేషనల్ ఫ్రంట్ రాజకీయాల్లో ఎన్టీఆర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్, జిల్లేపల్లి, సుదీర్ బాబు, మండల స మై ఖ్య అధ్యక్షురా లు, కర్ల. కోటేశ్వరి,చంచు. రమేష్, ముళ్లపాటి, ప్రసాద్, మాదినేని విక్రమ్,నల్లపు నేని. కొండ, ఆగడపాటి, ప్రవీణ్, బీసీ సెల్ కొలిపాక బ్రాహ్మం,నాగేశ్వరరావు ఏలూరి. కృష్ణ,జిల్లేపల్లి, ప్రభాకర్, తెలుగు యువత యువ న్యాయ వాది బొద్దు,శ్రీ ధర్,ముళ్ళ పాటి,రాము,సము ద్రాల, రామారావు, ముళ్లగిరి. రాంబాబు, చింతల. పాండవులు, కంభం. చిరంజీవి, గోపాల రావు,తదితరులు పాల్గొన్నారు,అనంతరం ప్రజల కు మిఠాయి లు పంపిణీచేశారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**పెడన,జనవరి 18 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం నాడు రక్తదాన శిబిరం నిర్వహించారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో పట్టణం లోని పార్టీ కార్యాలయంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ సిబ్బంది టిడిపి కార్యకర్తల నుంచి రక్తాన్ని సేకరించారు. రక్త దానం చేసిన కార్యకర్తలను శాసనసభ్యులు కేపీ అభినందించారు.

# ప్రచారరధం తో వైభవంగా గ్రామోత్సవం...



**పెనుగంచిప్రోలు,జనవరి 18 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్యస్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు ది 18.01.2025 శనివారం ధర్మ ప్రచారంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయి న, గోపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ప్రచార రథం తొ గ్రామోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారి దీక్షా స్వాములు వేలాదిమంది పాల్గొని గ్రామోత్సవం విజయవంతం చేయడం జరిగినది,అనంతరం దేవాలయం తరుపున గురు స్వాములకు శేష వస్త్రం ప్రసాదాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలను ఘనముగా నిర్వ హించారు. ఈ సందర్బంగా చిల్లింగ్ సెంటర్ ఆవరణలో గల ఎన్టిఆర్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు. ఈ సందర్భముగా ఛైర్మన్ మాట్లాడుతూ మ్యాక్స్ చట్ట రూపకర్త, సహకార రంగ స్ఫూర్తి ప్రదాత, సహకార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు ఎన్టీ రామారావు. అలాంటి మహనీయుని పేరుని విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణ లో 2020 వ సంవత్సరంలో నిర్మించిన నూతన పాల ఉత్పత్తుల బ్లాక్ కి నందమూరి తారక రామారావు బ్లాక్ గా నామకరణం చేశామని, అలాగే వీరవల్లి లో నిర్మించి 2023 వ సంవత్సరంలో ప్రారంభించిన అధునాతన నూతన పాల ఫ్యాక్టరీ కి నందమూరి తారక రామారావు ప్రాంగణంగా నామకరణం చేసి కృష్ణా మిల్క్ యూనియన్ ఘన నివాళులు అర్పించిందని ఈ సందర్బంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు పిన్నమనేని లక్ష్మీప్రసాద్ , సంఘ అధ్యక్షులు, క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు, హనుమాన్ జంక్షన్ పెద్దలు, సూపర్వైజర్లు, సమితి సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనాలే నేటి తరానికి స్ఫూర్తి

- ప్రజలే దేవుళ్ళు..సమాజమే దేవాలయం ఇదే మా నినాదం
- ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం,జనవరి 18 (వార్తాప్రభ) :** ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నిదానంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగువాడి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ,పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా,అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పించన్, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇస్తూ వారిని దత్త పుత్రులుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్ళిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆర్థిక మూలాలు దెబ్బతిని నష్టపోయామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి ముందుకు సాగిపోతున్నామన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తిని భవిష్యత్తులో కుడా కొన సాగిస్తూ, రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

# మానవత్వానికి ప్రతీక రక్తదానం

- రక్తదానం చేద్దాం -నిండు ప్రాణాలను కాపాడదాం
- మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,జనవరి 18 (వార్తాప్రభ) :** మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఆకలి తీరుతుందని,రక్తదానం చేస్తే నిండు ప్రాణాలను కాపాడతామని అన్నారు.సేవాదక్షతకు మారుపేరుగా,పేదల పక్షపాతిగా స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు, ఆశయాలు ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌముడుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, గొప్ప మానవతా వాదిగా ఎన్టీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. సమాజంలో మానవ రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని,రక్తదానం చేయడం ఒకటే మార్గమని మంత్రి సుభాష్ అన్నారు. రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని స్వచ్ఛందంగా రక్తం దానం చేయాలన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రక్తనిధి ఏర్పాటు చేస్తామన్నారు.రక్తానికి కులం,మతం, వర్గం,ప్రాంతం వంటి బేధాలు ఉండవని, కేవలం ప్రాణం కాపాడడం మాత్రమే తెలుసు అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.ఎన్టీఆర్ ట్రస్టు వైద్యులు సిబ్బంది, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

# మండలాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుకుందాం-ఎంపిడివో అనురాధ

- మైలవరం లో 'స్వచ్ఛ ఆంధ్ర ' స్వచ్ఛ్ దివస్' అవగాహన ర్యాలీ
- కర్ర చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు









**మైలవరం,జనవరి 18 (వార్తాప్రభ) :** మైలవరం మండలాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దుకుందా మని ఎంపిడివో పి.అనురాధ అన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర ' స్వచ్ఛ్ దివస్' కార్యక్రమంలో భాగంగా ఎంపిడివో ఆధ్వర్యంలో శనివారం మైలవరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల లో పచ్చదనం,పరిశుభ్రతపై అధికారులు ప్రజాప్రతినిధులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కర్ర చీపుర్లు చేతపట్టి క్లీనింగ్ డ్రైవ్ చేపట్టారు.రోడ్లపై చెత్త ఊడ్చి పరిసరాలను శుభ్రపరిచారు.బహిరంగ ప్రదేశాలు,బస్టాప్‌లు,మొదల్కైన ప్రదేశాల లో మూసుకుపోయిన కాలువలు, డ్రైయిన్‌లలో పూడిక తీయడం వంటి పనులు నిర్వహించారు.అనంతరం ఎంపిడివో అనురాధ మాట్లాడుతూ అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాలు రోడ్ల వెంట వ్యర్థా పద్ధార్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్వచ్ఛ ఆంధ్ర ' స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధ్యానత ఇస్తుందన్నారు. జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు ప్రతినెల మూడవ శనివారమును స్వచ్ఛ దివాస్ గా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని,ప్రతినెల ఒక థీమ్ ను నిర్ణయించి,థీమ్ అనుగుణం గా స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. రోడ్లువెంట అనాధికరం గా వ్యర్థా పద్ధార్థాలను విడిచి వేయడం వలన వీపరితమైన దుర్గందంతో పాటు అంటు రోగాలు వచ్చే అవకాశముందని అన్నారు. నిర్ధేశించిన ప్రాంతాలలో మాత్రమే వ్యర్థాపద్ధార్థాలను వేయాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితీ అధికారులకు సూచించారు.న్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి,గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి, గ్రామపంచాయతీ ఈవో రఫీ, మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్ వల్లే బడుగు-బలహీనవర్గాలకు రాజకీయ అవకాశం దక్కింది
- ఆస్తిలో సమానహక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్
- చెల్లెలకు,అక్కలకు సమానహక్కు ఇవ్వాలి.. చట్టానికి మాజీముఖ్యమంత్రి అతీతులు కారు
- నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం,జనవరి 18 (వార్తాప్రభ) :** నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత గన్నవరం క్యాంప్ కార్యాలయం లో మెగా బ్లడ్ బ్యాంక్ ప్రారంభించారు.అనంతరం గన్నవరం సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముస్తాబాద్ కార్యక్రమంలో వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగువారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేసారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాకా మునుపు మదరాసీలుగా గుర్తించే వారిని కానీ ఎన్టీఆర్ సీఎం అయినా తర్వాత ఆంధ్రులుగా గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ ఆస్తిలో స్త్రీలకు సమానహక్కు, రెండు రూపాయలకు కిలో బియ్యం, ప్రతిపేదవాడికి సొంతింటి కల వంటి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆస్తిలో సమానహక్కును అందరూ పాటించాలని అది చట్టమని చట్టానికి మాజీ ముఖ్యమంత్రి తో పాటు ఎవరు అతీతులు కారు అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన మరణంహ లేని మహానాయకుడని కొనియాడారు. అన్న నందమూరి తారకరామారావు టీడీపీ ఏర్పాటు చేయడం వల్ల బడుగు-బలహీన వర్గాలకు రాజకీయ అవకాశం దక్కిందని గుర్తు చేశారు. గన్నవరం కూడలి లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని, పార్టీ నేతలు కూడ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.చరిత్రలో అమరావతి, ఎన్టీఆర్ పేర్లు అజరామరం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు , అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 18 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా మూలకొట్టు సెంటర్ వద్ద సీనియ-ర్ తెలుగు దేశం పార్టీ నాయకులు వీరమాచినేని బుజ్జి అధ్యర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోతుమర్తి సత్యనారాయణ , అట్లూరి శ్రీనివాసరావు , బోస్, అల్లా సురేష్, ఏలూరు రమణ , ఈమంది రంగారావు , వడ్లిల్లి లక్ష్మి , హిందీ మాస్టర్ , పర్వతనేని నాగేశ్వర రావు , తదితరులు పాల్గొని ఎన్టీఆర్ జోహార్ లు అర్పించారు. కాగా హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి నివాలార్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయి కళ్యాణి, దయాల రాజేశ్వరరావు, అట్లూరి శ్రీనివాసరావు, పుట్టా సురేష్ , వేగి రెడ్డి పాపారావు, వేములపల్లి శ్రీనివాసరావు, చింతల అప్పారావు, ఆళ్ల వెంకట గోపాల కృష్ణ, చలసాని శ్రీనివాసరావు, చిరుమామిళ్ల సూర్యం, వడ్డిల్లి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. వీరవల్లి, వేలేరు తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు.

# కుంటముక్కల లో యుగపురుషుడు ఎన్టీఆర్ కి ఘన నివాళి



**జి.కొండూరు,జనవరి 18 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామంలో యుగపురుషుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి ని స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్ మాట్లాడుతూ మరణంలేని మహా నాయకుడు ఎన్టీఆర్ అనీ,యుగానికి ఒక్కడు తరతరాలకు చెరగని చరిత్ర రాసిన మూడక్షరాల ప్రభంజనం స్వర్గీయ ఎన్టీఆర్ అని, ఆంధ్ర రాజకీయా లలో పెను సంచలనం సృష్టించి పేదోడి గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయార ని కొనియాడారు.ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువరానివి అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు సుఖవాసి శ్రీహరి, ఎంపీటీసీ సంధి పాము జయలక్ష్మి, లంక నాగేశ్వరరావు, మనం నాగేశ్వరరావు,తమ్ముల దుర్గారావు, కొమ్మ వరపు వెంకటేశ్వరరావు, యడవల్లి వెంకటేశ్వరరావు,పి. వెంకట్రావు, లక్ష్మణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్



**కోడూరు, జనవరి 18 (వార్తాప్రభ) :** రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనునట్లు ఎంపీడీవో సుధా ప్రవీణ్ తెలిపారు. శనివారం కోడూరు డంపింగ్ యాడ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరిచి మొక్కలు నాటారు.స్వచ్ఛదివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచి వెన్న షైనీ, పంచాయతీ సెక్రెటరీ బండే శేషగిరిరావు ఎంపీటీసీ సభ్యులు తిమ్మన వెంకట నాంచారయ్య,వార్డ్ మెంబర్ లు వెన్న ప్రసాద్, మెండు అర్జున్ రావు ఎనర్జీఎస్ సిబ్బంది, సచివాలయ,గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది,పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ కు ఘన నివాళి



**కోడూరు,జనవరి 18 (వార్తాప్రభ) :** దివంగత నేత తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు కు కోడూరు మండల టిడిపి నేతలు ఘన నివాళులర్పించారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కోడూరు సెంటర్లో, ఎన్టీఆర్ చిత్రపటానికి ,గొల్లపాలెం రోడ్ నందు నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగువారి ఖ్యాతిని నలుదిశలా విస్తరింప చేసిన యుగపురుషుడు అన్న నందమూరి తారక రామారావు అని మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ 12 కేంద్రాలకు ఆకుకూరలు పంపిణీ..



**పెనుగంచిప్రోలు, జనవరి 18 (వార్తాప్రభ) :** మండలకేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో చిలకల్లు ప్రాజెక్టు అధికారిని లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషా ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం ఆరో సెంటర్ స్కూల్ నుండి శనివారం మిగిలిన పెనుగంచిప్రోలు లో ఉన్న 12 అంగన్వాడీ కేంద్రాలకు ఆకుకూరలను పంపిణీ చేయడం జరిగింది.

# పర్యవేక్షణ లేకుండ సిమెంట్ రోడ్ల నిర్మాణం..!



**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా ఒక్క ప్రభుత్వ అధికారి కూడా పర్యవేక్షణ లేకుండా సిమెంట్ రోడ్ల నిర్మాణం చేస్తున్నారనీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా జనరల్ సెక్రటరీ కోటప్రోలు నాగు ఆరోపించారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని గుడ్లవల్లేరు మండలంలో చిత్రం గ్రామంలో శనివారం పంచాయతీరాజ్ శాఖ వారు సిమెంట్ రోడ్ల నిర్మాణం మొదలుపెట్టారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ కి గాని స్థానిక ఎంపీటీసీ సభ్యుర్యాలికి గానీ సమాచారం ఇవ్వలేదన్నారు. కనీసం ఒక్క ప్రభుత్వ అధికారి కూడా రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ లేదని విమర్శించారు. కనీసం రోడ్డు మందంగాని రోడ్డు వెడల్పు గాని చూసే నాధుడు లేదు ఆరోపించారు. ఇటువంటి పరిస్థితుల మధ్య పంచాయతీరాజ్ శాఖ రోడ్లు నిర్మాణం చేస్తున్నదని కోటప్రోలు నాగు పేర్కొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి.. కొనకళ్ళ సీతయ్య



**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** కానుమోలుకు చెందిన వై. నాగలక్ష్మీ అనారోగ్య కారణంగా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. ఆమెకు వైద్యులు ఎ పాజిటివు రక్తాన్ని అందజేయాలన్నారు. తక్షణమే ఆసుపత్రి సిబ్బంది ఫ్యామిలీ బ్లడ్ డోనర్ కొనకళ్ళ సీతయ్యను సంప్రదించగా ఆయన తమ ట్రస్ట్ సభ్యురాలు అల్లు కళ్యాణి నాగలక్ష్మికి రక్తదానం చేసింది. ఈ క్రమంలో రక్తదాతను రక్తదాన ప్రోత్సాహకులు మరియు ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య తదితరులు అభినందించారు. కళ్యాణి ఇప్పటికి 23వ సారి రక్తదానం చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కొనకళ్ళ సీతయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ 3 నెలలకు ఒకసారి సంవత్సరానికి నాలుగు సార్లు వైద్యుల సలహామేరకు రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అవసరమైన వేళల్లో అత్యవసర సమయాల్లో రక్తదానం చేసేందుకు తమ ట్రస్ట్ సభ్యులు అన్ని వేళలా సిద్దంగా ఉన్నారని తెలిపారు. తమ సేవలను వినియోగించుకోవాలన్నారు.

# ఘనంగా త్యాగయ్య ఆరాధనోత్సవం



**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** సంగీత సద్గురు శ్రీశ్రీశ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాన్ని శనివారం స్థానిక సత్యనారాయణ పురంలోని ఉపద్రష్ట బ్రాహ్మణ సత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంగీత కళాకారులు త్యాగయ్యకు పంచరత్నాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పోకూరి శ్యామసుందర్, పలువురు స్థానిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పోపూరి శ్యామసుందర్, ఉపద్రష్ట రామస్వామిశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా త్యాగరాజ స్వామివారి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. సంప్రదాయబద్దంగా సంకీర్తనలను ఆలపించారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అన్న నందమూరి



**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** ఎక్కడ తెలుగువాణి వికసించి నినదిస్తుందో అక్కడ నందమూరి ఆశయం సజీవమై మనుగడ సాగిస్తుందని ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డివి సత్యనారాయణ దివంగత నందమూరి తారకరామారావుకు నివాళులర్పించారు. ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన స్థానిక నాగవరప్పాడు వంతెన వద్ద 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివిఎస్ మాట్లాడుతూ తెలుగు ప్రజల నిజమైన ఆస్థి నందమూరి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మామిళ్ళపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, వాకర్స్ సీనియర్ నాయకులు సిహెచ్ మల్లిక్, మామిళ్ళపల్లి చిన్న నారాయణరెడ్డి, పామర్తి కేశవరావు, మెరుగుమాల శివరామకృష్ణ తదితరులు నివాళులర్పించారు.

# స్టేడియం కార్మికులకు ఎన్టీఆర్ వాకర్స్‌చే దుస్తుల పంపిణీ



**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద అన్న నందమూరి కాంస్య విగ్రహానికి ఫౌండర్ ప్రెసిడెంట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టేడియం కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. క్లబ్ నేతలు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సేవా ప్రస్థానం కొనసాగుతుందన్నారు. ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. పట్టణ నడిబొడ్డున క్రీడా ప్రాంగణాన్ని నిర్మించి అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతంలో క్రీడోన్నతికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోన రామారావు, డిప్యూటీ గవర్నర్ మెరుగుమాల శివరామకృష్ణ, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, కోశాధికారి చింతా దుర్గారామకృష్ణ, నేతలు బొప్పన కుటుంబరావు, లింగం చిట్టిబాబు, పొన్నూరు సత్యనారాయణ, మున్నలూరి రామకృష్ణ. వంగపండు బ్రహ్మాజీ, కె.సూర్యనారాయణ, తమ్మినేని రామ్మోహన్, మసిముక్కు వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా స్వ చ్ఛ దివాస్ పై ప్రతిజ్ఞ..



**పెనుగంచిప్రోలు, జనవరి 18 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో ప్రతి గ్రామ పంచాయితీ లో పంచాయితీ సిబ్బంది మరియు గ్రామప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కమ్యూనిటీ టాయిలెట్స్ శానిటేషన్ మరియు చెత్తకుప్పలు తొలగించుట, ప్రజలకు స్వచ్ఛత గురించి అవగాహన కలిగించుట మరియు స్వచ్ఛత గురించి ప్రతిజ్ఞ చేయించారు,ఈ కార్యక్రమములో గ్రామ గౌరవ సర్పంచ్ వేల్పుల, పద్మ కుమారి,మరియు ఎంపీడీఓ జి. శ్రీను ,ఈఓ శ్యామ్ కుమార్,ప్రపీ ఆర్ డి.కె . సుభారావు పంచాయతి కార్యదర్శిలు అంగనవాడి టిచర్స్ ,పారిశుధ కార్మికులు పాలుగోన్నారు.



# ఎన్టీఆర్ కు ఘన నివాళి

**ఆగిరిపల్లి, జనవరి 18 (వార్తాప్రభ) :** ఈ రోజు ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి లో కీర్తి శేషులు ఎన్ టి రామారావు గారి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మదుపల్లి గోపాల్, పామర్తి నరసింహ రావు,మాదల సత్య కుమార్,గోళ్ల రాజు మరియు పలువురు తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన.. స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలు ● వర్ధంతిని పురస్కరించుకొని స్వయంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే రాము..







**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజల మంచి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలు గుడివాడ పట్టణంలో శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా నాగవరప్పాడు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి కూటమి నేతలతో కలిసి.. ఎమ్మెల్యే రాము పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వరకు కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాము బైక్ ర్యాలీ నిర్వహించారు. స్టేడియం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము.. పూల మాలలతో నివాళులర్పించి.. మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో తొలిగా ఎమ్మెల్యే రాము రక్తదానం చేశారు.. పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు.. ప్రజలు ఉత్సాహంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. యుగ పురుషుడు ఎన్టీఆర్ జీవితం నాకు ఆదర్శ ప్రాయమన్నారు. ప్రజల మేలు కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు.. నాలాంటి ఎందరిలోనో స్ఫూర్తి నింపాయన్నారు. ఎన్టీఆర్ పెంచి పోషించిన పార్టీలో పని చేయడం నాకెంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వెంటి లేటర్ పై ఉన్న రాష్ట్రానికి.. జవసత్వాలు తీసుకొచ్చేందుకు.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారని ఎమ్మెల్యే రాము కొనియాడారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి.. ఎమ్మెల్యే రాము ప్రభుత్వ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసె మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాస రావు, జనసేన అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, జనసేన పార్టీ నాయకులు సందు పవన్, వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, చింత రామకృష్ణ, కొడమల గంగాధర్, జి. మహేష్, గుడివాడ టౌన్, నందివాడ, గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు గ్రామల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

**ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత దుప్పట్లు పంపిణీ.. :** అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శనివారం గుడివాడ పట్టణం ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ (వాకర్స్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ) వారి సౌజన్యంతో పేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ యమ్. దీవెన, సెక్రటరీ వి. ప్రతిమ, ట్రెజరర్ యమ్. కృష్ణకుమారి మరియు అసోసియేషన్ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీ..

● స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,జనవరి 18 (వార్తాప్రభ) :** ఈ రోజు స్వచ్ఛ "ఆంధ్ర-స్వచ్ఛ దివస్" స్వచ్ఛ కృష్ణ-స్వచ్ఛ గుడివాడ పట్టణం కార్యక్రమం లో భాగంగా గుడివాడ మునిసిపల్ కార్యాలయం నుండి నెహ్రూ చౌక్ వరకు కాలినడకన వచ్చారు. అనంతరం నెహ్రూ చౌక్ లో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలిగండ్ల రాము, ఏ.పీ. స్టేట్ వేర్ హౌస్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లతో పాటు కూటమి పార్టీలకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ అర్బన్ -నాగవరప్పాడు 5 & 6 సెంటర్ల పరిధిలో.. :** గుడివాడ అర్బన్ పరిధిలో నాగవరప్పాడు 5 & 6 అంగన్‌వాడీ సెంటరు నందు స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి (సిడిపిఓ) విజయ ఫ్లోరెన్స్, సూపర్‌వైజర్ నాగ జ్యోతి లు మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటరు పరిధిలోని మహిళలకు స్వచ్ఛ ఆంధ్ర గురించి తెలియజేశారు. నెలలో ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమం ఇంటింట జరిపించాలని తల్లులకు తెలిపారు. అలాగే అంగన్ వాడీ సెంటరు పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర.. ప్రదేశాలను వర్కర్లలతో పాటు పరిశుభ్రం చేయడంలో సహకరించారు. ఈ కార్యక్రమం లో అంగన్ వారీ వర్కర్లు జి. హైమ శ్రీ, కె. అమృతమ్మ లు సహాయకురాలు గాయత్రి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మల్లాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలో.. :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా శనివారం మల్లాయ పాలెం గ్రామ పంచాయతీ ఏరియా లో శ్యామలంబ మిల్లు వద్ద నుండి జంగిల్ క్లియరెన్స్ చేయించడ మైనది. ఇందులో ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీఓ శ్రీ బి వై విష్ణు ప్రసాద్ గారి పర్యవేక్షణ లో కూటమి నాయకులు యు మురళీ, పిచ్చియ్య, గోపాలకృష్ణ డి రవి షేక్ నూర్ తదితరులు పంచాయతీ కార్యదర్శి కోటయ్య సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకాయతిప్పలో పాపారావు కు ఘన సత్కారం



**కోడూరు,జనవరి 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియమితులై మొదటిసారిగా హంసలదీవి పంచాయతీలోని పాలకాయతిప్ప గ్రామానికి వచ్చిన చిలకలపూడి పాపారావును గ్రామానికి చెందిన చెన్ను చిన్న వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అగ్నికుల క్షత్రియుల సమస్యలపై అవగాహన ఉన్న పాపారావుకు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమని, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సన్మాన గ్రహీత పాపారావు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి అగ్నికుల క్షత్రియులు ఎదుర్కొంటున్న సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. జనసేన పార్టీ స్థాపించిన నాటి నుండి కూడా అగ్నికుల క్షత్రియులకు పవన్ కళ్యాణ్ ఎప్పుడు అండగా నిలబడుతున్నారని పాపారావు తెలిపారు. ముందుగా చిలకలపూడి పాపారావు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయన వెంకటేశ్వరరావు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మరే గంగయ్య,బచ్చు వెంకటనాథ్, పిట్టలంక సర్పంచి, ఉపసర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, బావిశెట్టి ప్రభాకర్ రావు, ఉల్లిపాలెం నీటి సంఘాల అధ్యక్షులు ఇజ్జినేని శివాజీ ,గ్రామస్తులు చెన్ను రామచంద్రరావు, మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ సముద్రాలు, చెన్ను నాగరాజు, నాగ పోతురాజు,జనసేన, టీడీపీ నేతలు కోట రాంబాబు, గుడిసేవ సూర్యనారాయణ, బొలిశెట్టి విఠల్ రావు,పూతబోయన కరుణ్ కుమార్,పూత బోయన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, సిద్ధినేని అశోక్ నాయుడు, అంద్రాజు శ్రీనివాసరావు, రేవు సువర్ణ రాజు, అవనిగడ్డ వెంకటేశ్వరరావు మత్తి సుబ్రహ్మణ్యం, ముద్దినేని చంద్రావు, కోలా వెంకటేశ్వరరావు , చందన నరసింహారావు, అప్పికట్ల వినోదు తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన, టిడిపి నేతలుపాల్గొన్నారు.


# ఎముకల పటిష్టతపై శ్రద్ద తీసుకోవాలి

● లీ ఫార్మా అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం. ● ఆహార నియమాలు పాటించాలి. ● ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేదుకు జాగ్రత్తలు అవసరం ● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి









**విశాఖపట్నం,జనవరి 18 (వార్తాప్రభ) :** శరీర భాగాల్లో ఎముకలు అత్యంత ప్రధానమైనవని,వాటి పటిష్టతకు నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని,వాటి వల్ల ఎముకలు ధృఢంగా తయారౌతాయని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. అర్మడ్ వెటరెన్స్ డే ,సందర్భంగా నావిల్ కోస్టల్ బెటరీ. బీచ్ రోడ్డులో లీ ఫార్మా లిమిటెడ్ సంస్థ అధ్వర్యంలో బోన్ అండ్ జాయింట్ హెల్త్ కండిషన్ మీద మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు లో పాల్గొన్న వారికి ఎముకలు పటిష్టత ఎలా వుంది,ఎముకల ధృఢత్వాన్ని ఏవిధంగా పెంచాలి అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు, వీటితో పాటు గా శరీరంలో ఫ్యాట్ కంపోజిషన్.మరియు హైట్ వెయిట్. వైస్ట్ హిప్ రేషియో, బీపీ, హిమోగ్లోబిన్, రండోమ్ బ్లడ్ సుగర్, అండ్ హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ టెస్టులు చేసారు డాక్టర్ మరియు న్యూట్రినిస్ట్ ఆ రిపోర్ట్ ని పరిశీలించి మందులు మరియు ఆహార నియమాలు తదితర జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీల రాణి ,జయలక్ష్మి , సరోజినీ మరియు లీ ఫార్మా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ -ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● జి.కొండూరులో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి ● స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఎన్టీఆర్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే





**జి.కొండూరు,జనవరి 18 (వార్తాప్రభ) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు అన్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామలో టీడీపీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధం తిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు.పంజా సెంటర్ లోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి మైలవరం శాసనసభ్యులు కృష్ణప్రసాద్ స్థానిక మండల పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని,పార్టీ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడిన పార్టీ అన్నారు.ఎన్టీఆర్ క్రమశిక్షణ, విలువలతో కూడిన రాజకీయాలను నేర్పించారన్నారు.నేడు ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు పార్టీని నడిపిస్తు న్నారని వెల్లడించారు.అందరూ అన్న ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వర రావు(బాల), మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్(వెంకయ్య),లంక రామకృష్ణ వరప్రసాద్,అంకెం సురేష్, అంకెం ఇందిరా ప్రియదర్శిని, ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారావు,జంపాల సీతారామయ్య చెన్నుబోన చిట్టిబాబు,జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), పటాపంచల నరసింహారావు,బడుగు రమేష్ (బుజ్జి బాబు),వుయ్యూరు చంద్రశేఖర్, వుయ్యూరు రమణ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పురోగతి పొందాలి..

● ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్.

● గుడారాల్లో నిర్వాసితులకు సహాయం



**చల్లపల్లి: అవనిగడ్డ,జనవరి 18 (వార్తాప్రభ) :** నిరుపేద కుటుంబాలు విద్యతో పురోగతి పొందాలని ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ కోరారు. శనివారం చల్లపల్లిలోని రెండు ఎస్టీ కాలనీల్లో గుడారాల్లో జీవిస్తున్న అరవై కుటుంబాలకు ఐవీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష వ్యయంతో నిత్యావసర సరుకులు, నూతన దుప్పట్లను సురేష్ – రోజా దంపతులు అందచేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యతోనే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యం అన్నారు. నిరుపేద ఎస్టీ కుటుంబాల వారు తమ పిల్లలను విద్యావంతులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వేములపల్లి రోజా, విదేశీ అతిధులు హిల్లరి, కారెన్ పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## లంక సురేంద్ర మోహన్ బెనర్జీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 18(వార్తాప్రభ)**ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా వీరవల్లి గ్రామంలో సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు లంక సురేంద్ర మోహన్ బెనర్జీ అధ్యర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రమఖులు గుండపనేని ఉమ వరప్రసాద్, కలపాల రాజబాబు, కలపాల నాని,ఎంపీటీసీ సభ్యులు అమృతపల్లి సూర్యనారాయణ, ఉపసర్పంచ్ లంక అజయ్, పిల్ల రామారావు, నందమూరి వేణుగోపాల్, నలినికాంత్, మండది రవీంద్ర, జ్ విష్ణు ప్రసాద్, లింగమనేని చిన్ని,బుగ్గ శివ,మానికల శివాజీ,పిల్ల అదృష్ట, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.టి రామారావు 29వ వర్ధంతి వేడుకలు





**కంకిపాడు జనవరి 18 (వార్తా ప్రభ, ప్రతినిధి )**మండల కేంద్రమైన కంకిపాడులో నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దివంగత నేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను కంకిపాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్.టి రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో శంకర నేత్ర చికిత్సలయం విజయవాడ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ళజోలను పంపిణీ చేశారు. సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు రాజా గురవయ్య,విక్రం, కొండా నాగేశ్వరరావు, పులి శ్రీనివాస్ రావు, అన్ని రామారావు, అన్నవరపు శివ పార్వతి, బాజీ, చిట్టూరి నాగేశ్వరరావు, వడ్డాది శ్రీనివాసరావు, కె రాజు, బొర్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ఊరూరా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు.



**ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి 18)**:నీతి, నిజాయితీకి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి నిదర్శమని నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. కడ్తాల్ మైసగండి , ఆమనగల్, తలకొండపల్లి, కల్వకుర్తి, వెల్దండ మండలాలలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ



నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి,శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అర్ధరాత్రి బాణాసంచా కాల్చి , కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఊరూర పండుగ వాతావరణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుని, ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు

**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం అన్ని పోలీస్ స్టేషన్లలో ఆయా పోలీస్ స్టేషన్లోని సిబ్బందిచే పోలీస్ స్టేషన్ మరియు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటించారు.




# బుడమేరు కట్టపై మట్టి అక్రమ తవ్వకాలు

**- పట్టపగలు ట్రాక్టర్లలో దర్జాగా తరలింపు**

**- చోద్యం చూస్తున్న జలవనరుల శాఖ అధికారులు**



**ఇబ్రహీంపట్నం, జనవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):**- కొండపల్లి పట్టణ పరిధిలోని శాంతి నగర్ వద్ద బుడమేరు కాలువ కట్టపై మట్టి అక్రమంగా తరలిపోతోంది. గత నాలుగు రోజుల నుంచి పట్టపగలు ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఓ వ్యక్తి బుడమేరు కట్టపై మట్టిని దర్జాగా తవ్వి తన పొలాన్ని మెరక చేసుకుంటున్నట్లు తెలిసింది. గత ఏడాది ఆగస్టు చివరి వారంలో కురిసిన భారీ వర్షాలకు బుడమేరు ఉగ్రరూపం దాల్చి గండ్లు పడిన కుడి, ఎడమ కట్టలపై మట్టి పోసి పటిష్ఠం చేశారు. కుడి కాలువ గట్టుపై పోసిన మట్టిని సదరు వ్యక్తి జేసీబీతో తవ్వించి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నాడు. బుడమేరు పొంగి ఇందిరమ్మ కాలనీని ముంచెత్తడంతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బలహీనంగా ఉన్న బుడమేరు కట్ట వద్ద మట్టి పోసి పటిష్ఠం చేయడం వల్ల కొంత ఉపశమనం కలిగితే, అదే మట్టిని అక్రమంగా తరలించడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా జలవనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్రమార్కులు దర్జాగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. జలవనరుల శాఖ అధికారుల నిర్లక్ష్యం ఇందిరమ్మ కాలనీకి శాపంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా తెలియనట్లు వ్యవహరిస్తున్నారంటే.. అక్రమార్కుడి నుంచి ముడుపులు పుచ్చుకోవడమే కారణమన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. మట్టి అక్రమ రవాణా విషయాన్ని స్థానికులు గురువారం సాయంత్రం ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా ఆయన రెవెన్యూ సిబ్బందిని మట్టి తవ్వుతున్న బుడమేరు కట్ట వద్దకు పంపారు. రెవెన్యూ సిబ్బంది వచ్చేసరికి జేసీబీ, ట్రాక్టర్లు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. అయితే బుడమేరు కట్టపై మట్టి అక్రమంగా తవ్వి తరలించినట్టు రెవెన్యూ సిబ్బంది గుర్తించి తహసీల్దార్ కు రిపోర్టు చేశారు.

## కర్మాన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే పూజలు.



**పూజలో పాల్గొన్న కుటుంబ సభ్యులు.**

**ఎల్బీనగర్/వార్త ప్రభ(జనవరి 18):**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కర్మాన్ ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయన భార్య మాధవి రెడ్డి,కుమారుడు పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ నేతలు,శ్రేణులు హాజరయ్యారు.

# తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పేరు చెరగని ముద్ర

**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వాడవాడల ఘన నివాళులు**

**కొటికలపూడిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే వసంత**



**ఇబ్రహీంపట్నం, జనవరి 18 (వార్తా ప్రభ ప్రతినిధి)**:- టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ది మరణం లేని జననం అని ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఆయన చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కొటికలపూడిలో ఆయన విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రపంచ వ్యాప్తంగా కోటి సభ్యత్వాలకు పైగా నమోదుతో ఎన్టీఆర్ కు ఇస్తున్న ఘనమైన నివాళి అన్నారు. పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను టీడీపీ కొనసాగిస్తుందన్నారు. అనంతరం గోకులాన్ని ప్రారంభించారు. తొలుత గ్రామంలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.



**తెలుగు వారి కీర్తిని చాటిన ఎన్టీఆర్**తెలుగు వారి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ చాటి చెప్పారని ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గుంటుపల్లిలో టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండపల్లి బీ కాలనీ ఎన్టీఆర్ సెంటర్ లో ఎన్టీఆర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కిలేశపురంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వసంత గజమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్, గీతామందిర్ రోడ్డులోని కౌన్సిలర్ వాసు ఇంటి వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు. పురేందర్ రెడ్డి.



**కూకట్ పల్లి, జనవరి 18(వార్తాప్రభ):**వివేకానంద నగర్ డివిజన్ మెయిన్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారు అదేవిధంగా విద్య ఆరోగ్య ఉచిత బియ్యం పథకం పెట్టి ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో మేలు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు దేవినేని ప్రసాద్ రామకృష్ణ వెల్ఫేర్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, సంజీవరెడ్డి,చంద్రకాంత్ రావు,మేక శివరాం ప్రసాద్, శ్రీనివాసరావు,శ్రీధర్ రావు, కుమార్,సాయి కృష్ణ,రామ్మోహన్ రావు,వెంకటేశ్వరరావు,లింగం తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి అదృశ్యం..



**జవహర్ నగర్, జనవరి, 18:( వార్తా ప్రభ)**అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్న వ్యక్తి అదృశ్యం అయిన కేసు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ శివాజీ నగర్ లో నివాసం ఉండే ఆకుల దేవిడ్ అనే వ్యక్తి వయసు 51 తరచుగా ఫిట్స్ రావడంతో ఇంటి వద్దనే ఉంటూ, భార్య ఆకుల శ్రీలత తో జీవించేవాడు. ఫిట్స్ వచ్చిన రోజులలో, మతిస్థిమితం కోల్పోయి బయటకి వెళ్లిపోయి, మరల తిరిగి వచ్చేవాడు. గతంలో ఇలాగే రెండు మూడు మార్లు జరిగింది. ఈనెల మూడవ తేదీన ఉదయం రెండుసార్లు డేవిడ్ కు ఫిట్స్ వచ్చి కొద్దిసేపటికి తగ్గిపోయింది. అదే రోజు రాత్రి దాదాపుగా 11 సమయంలో ఇంట్లో ఉండే కుటుంబ సభ్యులు పడుకోగానే,ఫిట్స్ వచ్చిన దేవిడ్ మతిస్మితం కోల్పోయి బయటికి వెళ్లిపోయాడు. అతని భార్య శ్రీలత లేచి చూసేసరికి ఇంట్లో కనపడలేదు. ఇన్ని రోజులు అతని గురించి అన్నిచోట్ల వెతికిన తర్వాత ఫలితం లేకపోవడంతో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేస్ నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదిత్యా, ఆశాజ్యోతి లకు ఆర్థిక సహాయం అందించిన మానవత

**హనుమాన్ జంక్షన్, జనవరి 18(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ మానవతా



కార్యాలయంలో శనివారం ఉదయం మానవత కన్వీనర్ ఘంటా సత్యనారాయణ ఇందిరా దేవి దంపతుల మనుమలు శ్రీహాస్, శ్రీహాన్ పుట్టినరోజు సందర్భంగా ఆశాజ్యోతి , ఆదిత్య పాఠశాలలకు 3,000 /- రూపాయల చొప్పున అందించారు . ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చిరంజీవులకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, గూడపాటి జయరామ చంద్రరావు, పాబోలు గణేష్ బాబు, వేగిరెడ్డి సూర్యనారాయణ , వడ్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి తమ రక్తాన్ని ఇచ్చి ప్రాణదాతలు అవ్వండి

**కంచికచర్ల జనవరి 18 వార్తా ప్రభ** ఆపదలో ఉన్నవారికి తమ రక్తాన్ని



అందించడం ద్వారా ప్రాణదాతలు కావచ్చునని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు టిడిపి కార్యకర్తలకు నాయకులు పిలుపునిచ్చారు. నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ ఆదేశానుసారం ద్వి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో స్థానిక టిడిపిపార్టీ కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు నాయకులతో రక్తదాన శిబిరాన్ని శనివారం కోగంటి చేతులతో ప్రారంభించారు. ఈ శిబిరం నందు సుమారు 100 మంది టిడిపి కార్యకర్తలు నాయకులు రక్తదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ రక్తాన్ని అందించడం ద్వారా ఒకరి ప్రాణాన్ని మనం కాపాడినట్లు ఉంటుందన్నారు. దానికి మీ సహాయ సహకారాలు అందించడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులతో పాటు ఈ రక్త దాన శిబిరం నందు టిడిపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**పెనమలూరు జనవరి 18 (వార్త ప్రభ ప్రతినిధి )**తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కారణజన్ముడు, యుగ పురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా పెనమలూరు నియోజకవర్గం తాడిగడప సెంటర్ నందున ఉన్న ఎన్టీఆర్ విగ్రహని శనివారం నాడు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## పేదలకు కూడు గూడు గుడ్డ అందించిన ఘనత దివంగత ఎన్టీఆర్ ది

**దళిత రత్న పరిశపోగు రాజేష్**



**విజయవాడ పశ్చిమ జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పూలవమాలవేసి దళిత రత్న పరిసపోగు రాజేష్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీ రామారావు. దళిత బడుగు బలహీన వర్గాల ప్రజల లకు కూడు గుడ్డ గూడు అనే నినాదంతో 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీ రామారావు కి దక్కిందన్నారు. పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమాలను మరియు వృద్ధాప్య వితంతువులకు పెన్షన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కే దక్కిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళితరత్న పరిసపోగు రాజేష్ అన్నారు. నందమూరి తారక రామారావు దివంగతులై 29 సంవత్సరాలు గడచిన ఇప్పటికీ తెలుగు వారంతా ని గుర్తు తెచ్చుకొని కులమతలకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయన వర్ధంతి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ అంతట ఘనంగా జరిగాయని దళిత రత్న పరిస పోగు రాజేష్ తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ కారణజన్ముడు



**పెనమలూరు జనవరి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి )**తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కరణజన్ముడని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కొనియాడారు.తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కారణజన్ముడు, యుగ పురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా, పెనమలూరు నియోకవర్గం పోరంకి ఎమ్మెల్యే కార్యాలయం నందున శనివారం నాడు 110 మంది రక్త దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడె వెంకట్రామ్, వెలగపూడి శంకర్, అనుమోలు ప్రభాకరావు, దేవినేని రాజా, దోనవల్లి సుబ్బారావు టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.